APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 10 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 299 | పేజీలు : 12 | వెల : 5/-



స్థిరంగా బంగారం ధరలు

2లో..

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

- దోషిగా తేల్చిన అమెరికా ఫెడరల్ కోర్టు
- కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో న్యాయపర మైన ఎదురుదెబ్బ తగిలింది. లైంగిక వేధింపుల కేసులో ట్రంప్‌ను అమెరికా ఫెడరల్ కోర్టు దోషిగా తేల్చింది.

2లో..



## సింగరేణిపై కాంగ్రెస్, బీజేపీ కుట్ర

- సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్
- సింగరేణి ఆరోపణలపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోదు
- బిఆర్ఎస్ నేతలు కొప్పుల, బాల్క సుమన్ విమర్శలు



**హైదరాబాద్, నీలగిరివార్త :** సింగరేణిలో రాష్ట్రప్రభుత్వం వాటా 51 శాతం, కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం ఉందని.. బీజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణిని నిర్వీర్యం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిని లాభాల బాట పట్టించాం.. సింగరేణిలో కారుణ్య నియామకాలను కేసీఆర్ ఇచ్చారు.. జీవో 76 కింద వేలాది కుటుంబాలకు పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. థర్మల్ పవర్


మిగతా 2వ పేజీలో..

## వరంగల్‌కాంగ్రెస్‌లో ఆధిపత్య పైత్యం!

- ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ పంచాయితీ
- కొండా వర్సెస్, కడియం అన్నట్లుగా పరిస్థితులు
- మంత్రి పనితీరుపై కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు జిల్లాలో అలజడి సృష్టిస్తున్నాయి. ఇప్పుడు కొండా వర్సెస్ కడియం లాగా పరిస్థితి మారింది. కొండా తీరు పైనా స్థానికంగా వ్యతిరేకత వస్తోంది. దేవాలయాలను గాలికి వదిలేశారని, అన్యాక్రాంత భూములపై చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్‌లోనే విమర్శలు ఉన్నాయి.





**వరంగల్, నీలగిరివార్త :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు జిల్లాలో అలజడి సృష్టిస్తున్నాయి. ఇప్పుడు కొండా వర్సెస్ కడియం లాగా పరిస్థితి మారింది. కొండా తీరుపైనా స్థానికంగా వ్యతిరేకత వస్తోంది. దేవాలయాలను గాలికి వదిలేశారని, అన్యాక్రాంత భూములపై చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్‌లోనే విమర్శలు ఉన్నాయి. ఇకపోతే తాజా వివాదం టీపీసీసీ దృష్టికి చేరాయి. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను బుధవారం కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖకు సంబంధించిన అంశాలపై తనకు సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకపక్షంగా సమీక్షా సమావేశం నిర్వహించారని, ఇది ప్రభుత్వ ప్రోటోకాల్‌కు విరుద్ధమని కొండా సురేఖ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై పార్టీ పరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె టీపీసీసీ అధ్యక్షుడిని కోరారు. ఇదే విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా 2వ పేజీలో..



## బిఆర్ఎస్ ఖాతాలో 1400 కోట్లు

- ప్రజలకు పంచాలన్న కవిత
- అమరుల కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్

బీఆర్ఎస్ ఖాతాలోని రూ.1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదా? అని ప్రశ్నించారు.

2లో..

## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ

- దేశ ఆర్థిక వ్యవస్థలో 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
- తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలింపు
- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు
- ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, నీలగిరివార్త :** 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుంది. అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. 1.34 కోట్ల మంది ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారు. ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆంఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి,

మిగతా 2వ పేజీలో..

## హరీష్‌రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

- అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు
- ఎల్‌నినోపై కార్యాచరణ చేపడతున్నాం
- సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీలో డ్యామేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని

మిగతా 2వ పేజీలో..

## 11న యాదాద్రి ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం

2లో..



## తాడిచర్ల-2 కేటాయింపు కిషన్ రెడ్డి కృషి ఫలితమే

- యూపిఏ హయాంలో కేటాయింపు అవాస్తవం
- భట్టి వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే పాయల్

2లో..

## వ్యవసాయ రంగానికి పెద్దపీట

- రెండున్నరేళ్లలోనే 35వేల కోట్లు రైతులకు అందచేత
- రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాం
- బిఆర్ఎస్ పాలనలో క్రాప్ డ్యామేజ్‌కు ఒక్క పైసా ఇవ్వలేదు
- ఖమ్మం పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం, నీలగిరివార్త :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల

మిగతా 2వ పేజీలో..



## బండి భగీరథ్‌కు బెయిల్ శాంక్షన్

- షరతులు విధింపు
- దర్యాప్తుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌కు ఊరట లభించింది. పోక్సో కేసులో అతడికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

2లో..

## ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

- 2027 మార్చికి 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు
- వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నల్లచట్టమే
- పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై ఫోటోల పిచ్చిని తుడిచేశాం
- పురాణాల్ని దూషించి, పాకిస్తాన్‌ను సమర్థించిన రావణ్‌కు వైసీపీ ఆర్థిక సాయం
- బనగానపల్లె బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**బనగానపల్లె, నీలగిరివార్త :** ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండేలా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. "గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలి అయ్యాయి. నచ్చని వారిని భయపెట్టేందుకు వారి భూముల్ని గత పాలకులు 22ఏ కింద చేర్చారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్ల చట్టాన్ని తెచ్చారు. ప్రజల ఆస్తుల్ని కాజేసేలా భయాందోళనలు సృష్టించారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత

మిగతా 2వ పేజీలో..

## బిఆర్ఎస్ రాజ్యసభ నేతగా వద్దిరాజు

### సురేశ్ రెడ్డి పదవీకాలం ముగియడంతో కెసిఆర్ నిర్ణయం



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫ్లోర్‌లీడర్‌గా నియమితులయ్యారు. రాజ్యసభ సభ్యుడుగా, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను ఫ్లోర్ లీడర్‌గా నియామకం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్

### రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు జారీ



**హైదరాబాద్, నీలగిరివార్త :** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ. 7,345. 12కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్-1ఏ, జోన్-1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ., ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో రివర్‌ఫ్రంట్ పనులు జరుగనున్నాయి. భూసేకరణ వ్యయం మినహా రూ. 7,345. 12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ. 4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా.. ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ విధానంలో నిర్వహించనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఎమ్ఆర్‌డీసీఎల్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## 11న ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం



**యాదగిరిగుట్ట, నీలగిరివార్త :** ఈనెల 11న యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో భవాని శంకర్ వెల్లడించారు. తిరుమల తరహాలో ఆలయంలోని బంగారు వాకిలి వద్ద ఉదయం 11 .37 గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. అనంతరం ప్రెసిడెంట్ సూట్‌లో ట్రస్ట్ బోర్డ్ మొదటి సమావేశం జరుగుతుందని వివరించారు. ట్రస్ట్ చైర్మన్‌గా ఎం సత్యనారాయణ రెడ్డి, మరో ముగ్గురు సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యుల ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఈ ప్రమాణ స్వీకా రానికి మీడియాకు అనుమతి లేదన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథు లకు ఎవరికి ఆహ్వానం అందజేయలేదని వెల్లడించారు. ఒకవైపు దేవస్థా నం అధికారులు ఆహ్వానపత్రికను వీఐపీలకు అందజేస్తూనే మరో వైపు ఎవరికి ఆహ్వానం లేదనడంపై విచిత్రంగా ఉందని స్థానికులు ఆరోపించారు.

## స్థిరంగా బంగారం ధరలు



**హైదరాబాద్, నీలగిరివార్త :** అంతర్జాతీయ భౌగోళిక కారణాల నేపథ్యంలో బంగారం ధరలు క్రమంగా తగ్గుదల నమోదు చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,43,120గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ. 1,31,190గా ఉంది. మరోవైపు వెండి ధరల్లో కూడా స్వల్ప తగ్గుదల నమోదైంది. కిలోకు వంద రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడల్లో కిలో వెండి ధర రూ. 2,44,900గా ఉంది.

## ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

మొదటిపేజీ తరువాయి..

జఠిలం చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేశాం. భూ వివాదాల పరిష్కారానికి ధృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. గత పాలకులు ప్రజల భూమి పత్రాలపైన, సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు. ఆ ఫోటోల పిచ్చిని తుడిచేసేందుకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తున్నాం. కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లను పెట్టి తప్పులు లేకుండా రైతులు, భూ యజమానులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. ఇదో ఉద్యమంగా, పవిత్రమైన కార్యక్రమంగా చేపట్టి భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నాం. 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70.,605 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేస్తాం. ఏపీని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం. ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తుల్ని సంబంధిత వ్యక్తులకు చెందేలా చేస్తున్నాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం. డోన్ నియోజకవర్గంలో ఉన్న 2074 ఎకరాల వక్ఫ్ భూముల్ని కూడా 22ఏలో గత పాలకులు పెట్టారు. ఆ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యల్ని పరిష్కరించాం.” అని సీఎం అన్నారు. వారు రాసింది రక్త చరిత్ర-మాది అభివృద్ధి సంకల్పం”రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యల్ని పరిష్కరించటంతోపాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తున్నాం. రాయలసీమ ముఖచిత్రాన్ని మారుస్తున్నాం. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్కా డిఫెన్సు ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతోంది. డిఫెన్సు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాల్లో ప్రాజెక్టులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. రాయలసీమలో తయారైన ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లు దేశమంతా తిరుగుతాయి. రూ. 40వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారుతుంది. నగరాలు, పట్టణాల కంటే కడప జిల్లా లింగాల వంటి ప్రాంతాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉంది. నంద్యాలలోనూ హార్టికల్చర్ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయి. ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్ లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే జలధార కార్యక్రమాన్ని కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం.. అని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

- అమరుల కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్



**భద్రాద్రికొత్తగూడెం, నీలగిరివార్త :** బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదా? అని ప్రశ్నించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మా పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా ఫిర్యాదులు ఇచ్చారు. టీఆర్ఎస్ పేరు నాకు రాకుండా కుట్రలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి నీతినియమాలు అంటూ ఏమీ లేవా? తల్లి, చెల్లి అనే సభ్యత మరిచి పార్టీ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. నా కంఠంలో ప్రాణముండగా మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లను. నా పోరాటాలు ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, భాజపా చేతులు కలిపాయని ఆరోపించారు. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రోకో కింద కేటీఆర్ అక్రమ పర్మిషన్లు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్‌రావు అనకొండ. బీఆర్ఎస్ పార్టీ ఇంకా ఆయన్నే ముందు పెడుతోంది. ఆ పార్టీ ఈ జన్మలో బాగుపడదు.. అధికారంలోకి రాదు. పెద్దాయనకు మరకలు అంటించిన ఆయనకు 3 నెలలు మంత్రి పదవి కావాలంట. కేటీఆర్ ఇటీవల రూ. 188 కోట్లతో ఓ ఇంగ్లిష్ పత్రిక కొన్నారు. ఫీనిక్స్ సంస్థకు రూ. 80వేల కోట్ల విలువైన భూముల కట్టబెట్టారు. ఆ సంస్థ రూ. 33 లక్షల టన్నుల కలప కొట్టేస్తోందని కవిత ఆరోపించారు.

## తాడిచర్ల-2 కేటాయింపు కిషన్ రెడ్డి కృషి ఫలితమే

### బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** తాడిచర్ల-2 గని కేటా యింపు పూర్తిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి ఫలితమేనని ఆదిలాబాద్ బీజేపీఎమ్మెల్యే పాయల్ శంకర్‌అన్నారు. యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించలేకపోయిందని విమర్శించారు. సింగరేణికి మీరేం చేశారని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీని ఒప్పించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ గనిని సింగరేణికి కేటాయింపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తాడిచర్ల గని కేటాయింపును సింగరేణి కార్మిక సంఘాలు స్వాగతిస్తూ ప్రధాని మోదీ, కిషన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల్లో వ్యక్తమవుతున్న ఆనందాన్ని, బీజేపీకి వస్తున్న ప్రజాదరణను కాంగ్రెస్ సహించకలేకపోతోందన్నారు. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై కూడా పాయల శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిపై రూ. 32 వేల కోట్ల బకాయిలు మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ. 22 వేల కోట్ల బకాయిలు పెట్టిందని అన్నారు. మొత్తం రూ. 55 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు.

## సింగరేణిపై కాంగ్రెస్, బీజేపీ కుట్ర

మొదటిపేజీ తరువాయి..



ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేసీఆర్ కృషి ఉంది. గనుల వేలానికి సంబంధించిన ఎంఎంటీఆర్ బిల్లును నేను ఎంపీగా వ్యతిరేకించా..బీఆర్ఎస్ ఆ చట్టానికి వ్యతిరేకంగా లోక్‌సభ నుంచి వాకౌట్ చేసింది.. సింగరేణిని వేలం పాట పెడితే సింగరేణి నష్టపోతుందని ఆనాడే రాజ్యసభలో మా పార్టీ తరపున ఆనాడు కేశవరావు మాట్లాడిండు. సింగరేణి బొగ్గు బావులను వేలం వేయొద్దని ప్రధాని మోడీకి కేసీఆర్ లేఖ రాశారు. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిని సిరుల గనిగా ఉంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిలో కుంభకోణాలకు అడ్డాగా మారిపోయిందని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ తో టెండర్ లో కుంభకోణం చేశారు. 42 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు 16 వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో సింగరేణిలో మొత్తం 16 వేల కోట్ల కుంభ కోణాలు జరిగాయన్నారు. మా నాయకుడు హరీష్ రావు బొగ్గు నిల్వల చూసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత సింగరేణిలో డీజిల్ కుంభకోణానికి తెరలేపారు. పంపకాల విషయంలో ముఖ్యమంత్రి మంత్రుల మధ్య పంచాయతీ రావడంతో ,ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్ టెండర్ ను రద్దు చేశారు .బడే బాయ్, చోటే బాయ్ మధ్యలో మిడిల్ బాయ్ కిషన్ రెడ్డి .అందరు కలిసి సింగరేణిని ముంచుతున్నారని ఫైర్ అయ్యారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి..



పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పని చేస్తున్నామని చెప్పారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.మీ. ప్రాంతాన్ని ఏరియాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

## హరీష్‌రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు


మొదటిపేజీ తరువాయి..



చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వదంతులను నమ్మొద్దని.. అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వర్చు వల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

## ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

- దోషిగా తేల్చిన అమెరికా ఫెడరల్ కోర్టు
- కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశం



**వాషింగ్టన్, నీలగిరివార్త :** లైంగిక వేధిపుల కేసులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను అమెరికా ఫెడరల్ కోర్టు దోషిగా తేల్చింది. రచయిత్రి, మాజీ కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు రూ. 47 కోట్లు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. 2023లో విచారణ జరిపిన జ్యూరీ,ట్రంప్ లైంగిక దాడికి పాల్పడినట్లు, అనంతరం క్యారల్ పరువును దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసినట్లు తేల్చింది. దీంతో 5 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని అప్పుడే తీర్పు వెలువరించింది. లైంగిక దాడికి గాను 2 మిలియన్ డాలర్లు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలకుగాను 3 మిలియన్ డాలర్లు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ మే 2023లో కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై ట్రంప్ చేసిన అప్పీలును విచారించడానికి గత వారం అమెరికా సుప్రీం కోర్టు నిరాకరించింది. 1996లో న్యూయార్క్‌లోని ఒక డిపార్ట్‌మెంట్ స్టోర్‌లోని డ్రెస్సింగ్ రూమ్‌లో తనపై ట్రంప్ లైంగిక దాడి చేశారని క్యారల్ ఆరోపించారు. ఆ విషయాన్ని 2019లో ప్రచురితమైన ఓ పుస్తకంలో క్యారల్ రాశారు. ఆ ఆరోపణలు పూర్తిగా కల్పితమని, క్యారల్ ఒక పిచ్చిదని ట్రంప్ కొట్టిపడేశారు. కాగా, ఇది ట్రంప్‌నకు సంబంధించిన ఏకైక సివిల్ కేసు కాదు. 2024లో పరువు నష్టం కేసులో క్యారల్‌కు అదనంగా 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని మరో జ్యూరీ తీర్పు ఇచ్చింది. ఆ కేసు కూడా ప్రస్తుతం న్యాయపరమైన ప్రక్రియలో కొనసాగుతోంది.

## బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

**హైదరాబాద్, నీలగిరివార్త :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌కు ఊరట లభించింది. పోక్సో కేసులో అతడికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. దర్యాప్తునకు సహకరించాలని బండి భగీరథ్‌ను ఆదేశించింది. హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో అతడిపై పోక్సో కేసు నమోదైంది. మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ భగీరథ్ విద్యార్థి అని, 45 రోజులకుపైగా జైలులో ఉండటంతో జీవితంలో చాలా కోల్పోయాడన్నారు. పరస్పర అంగీకారంతో జరిగిన దానిపై కేసులు నమోదు చేయడం చెల్లదని ఇదే విషయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులు పలు తీర్పుల్లో వెల్లడించాయన్నారు. బెయిల్ మంజూరు చేస్తే కోర్టు విధించిన షరతులకు కట్టుబడి ఉంటారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే వాంగ్మూలాల సేకరణ మొదలైందన్నారు. దర్యాప్తు దాదాపు పూర్తి కావచ్చిందని, గడువులోగా అభియోగ పత్రాన్ని దాఖలు చేస్తామన్నారు.


## వరంగల్‌కాంగ్రెస్‌లో ఆధిపత్య పైత్యం!

మొదటిపేజీ తరువాయి..

కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆమె వివరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిణామాలపై పార్టీ ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటోందని చెప్పారు. కొండా సురేఖ, కడియం శ్రీహరి ఇద్దరితో త్వరలోనే మాట్లాడి వివాదాన్ని సామరస్యంగా పరి ష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని, అలాంటి చర్యలను పార్టీ సహించబోదని మహేష్ కుమార్ స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్ష ణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఆయన తెలిపారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..



కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ. 8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ. 1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

## స్పీకర్, మండలి చైర్మన్‌తో సిఎస్ భేటీ



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ సీఎస్ సంజయ్‌జాజు గురువారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్‌కు, అసెంబ్లీ స్పీకర్‌కు సీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం వారు సీఎస్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## చేపూరి భీష్మచారిని సన్మానించిన గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ

**దేవరకొండ నీలగిరి వార్త**

గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ దేవరకొండ పట్టణానికి చెందిన చేపూరి భీష్మచారి కావ్య ని గురువారం కలిశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి విరాళాలని అందించాలని కోరారు. వెంటనే భీష్మాచారి ఒక లక్ష 116 రూపాయలకు గాను పదివేల 116 రూపాయలను మొదటగా అందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్ , కమిటీ సభ్యులు దొడ్డి వెంకటేశ్వర్లు, కర్నాటి జనార్ధన్, చొల్లేటి భాస్కరాచారి, మునిని అంజన్, నరసింహ చారి ,అంజి చారి తదితరులు ఉన్నారు.



## దేవరకొండ చేనేత సహకార సంఘం చైర్మన్ గా చెరిపల్లి బాలరాజు

### కార్యదర్శి కోశాధికారి ఉపాధ్యక్షులు ఎన్నిక

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా చెరిపల్లి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా పున్న గోవర్ధన్, కోశాధికారిగా వనం శీను, ఉపాధ్యక్షులుగా చిలువేరు స్వామి నందీశ్వర్, గురువారం ఎన్నికయ్యారు. వీరిని ఎన్నికల అధికారి నామ భాస్కర్ సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చెరిపల్లి బాలరాజు తన ప్యానల్ కార్యవర్గంతో కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులతో కలిసి సహకార సంఘం భవనం ముందు గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చేనేత సహకార సంఘం అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి అందేటువంటి అనేక సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గుర్రం విజయలక్ష్మి పగిడిమర్రి రఘురాములు, సిరిపోతు శ్రీరాములు, మునిని అంజిబాబు,పులిజాల జానీ, గాజుల వినయ్, మాకం మహేష్, పున్న భవనా ఋషి లీలావతి, రాపోలు భారతమ్మ, పున్న బిక్షమయ్య, వనం యాదయ్య, చెరిపల్లి యల్లయ్య జయలక్ష్మి, మునిని రమేష్ మునిని రమేష్, అప్పం ప్రకాష్, చిలివేరు శ్రీను, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ చేనేత సహకార సంఘం ఎన్నికల ఏకగ్రీవానికి పద్మశాలి సంఘం కుల పెద్దలం ముందుండి నడిపించాం

### రెండున్నర ఏండ్ల ఒప్పందం విస్మరించారు

**దేవరకొండ నీలగిరి వార్త**

చేనేత సహకార సంఘం సంఘం ఎన్నికల్లో కుల పెద్దల ఒప్పందం లో ఏకగ్రీవానికి కట్టుబడి ఉంటామని చెరుపెల్లి బాలరాజు ప్యానెల్ మాట ఇచ్చి విస్మరించారని దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, పులిపాటి నరసింహ, గాజుల రాజేష్, చిట్టిపోలు శ్రీధర్ అన్నారు. గురువారం పద్మశాలి సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏకగ్రీవానికి ముందు ఇరు ప్యానల్ చెరొక రెండున్నర సంవత్సరాల ఒప్పందాన్ని ఒప్పుకొని తప్పుకున్నారని అన్నారు. ఏకగ్రీవానికి ముందుండి ఇరు ప్యానల్ ఐదుగురును సభ్యులను విత్డ్రా చేయించామని బాలరాజు ప్యానెల్ వారు నలుగురిని విత్ డ్రా చేయించారని తెలిపారు. గురువారం జరిగిన కమిటీ ఎన్నికలో ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ వైస్ ప్రెసిడెంట్ పదవులను( ఎన్నికల అధికారి నామ భాస్కర్ ఆధ్వర్యంలో అధికారికంగా) బాలరాజు ప్యానెల్ ఆమోదించుకున్నారని తెలిపారు. పై విషయం పట్ల తమకు బాధ కలిగించే విధంగా ఉందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో చేనేత సహకార సంఘం సభ్యులు పగిడిమర్రి శ్రీనివాసులు, రాపోలు భారతమ్మ, చిట్టిపోలు శ్రీధర్ లు ఉన్నారు.



# ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

### నీల నాగరాజు, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

### వినోద్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఫీజు రీయంబర్స్మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తూ,ప్రభుత్వం చేయాలనుకున్న పనిని కోర్టుల ద్వారా చేపిస్తుంది. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ 2008 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫీజుల రియంబర్స్మెంట్ స్కీమును ఎలాంటి నిబంధన లేకుండా అమలు చేశారని, రాష్ట్రం వచ్చిన తరువాత ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక కుట్రలకు పాల్పడుతుందని, తాను చేయదలచుకున్న పనినీ కోర్టుల ద్వారా చేపిస్తుందని,రాష్ట్ర



ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ జులై 15న వేలాదిమంది విద్యార్థులతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థుల సత్తాను ప్రభుత్వానికి చూపిస్తామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయాలని గత రెండు సంవత్సరాలుగా కుట్ర చేస్తుందని,అందులో భాగంగానే 7000 కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించకుండా నాన్చవేత దొరణి అవలంబిస్తుందని, ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో అనివార్యంగా కాలేజీ యజమాన్యాలు కోర్టుల్లో కేసులు వేశారని, కోర్టుల్లో ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాల్సి ఉన్న, “రోగి కోరుకున్నది అదే, డాక్టర్ ఇచ్చిన మందు అదే” అన్నట్టు ప్రభుత్వం చేయాలనుకున్న రద్దును కోర్టు తీర్పుల ద్వారా పరోక్షంగా చేపిస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ప్రభుత్వం ఫీజుల రియంబర్స్మెంట్ విషయంలో దిగి రాకపోతే జులై 15 వ తేదీన వేలాదిమంది విద్యార్థులతో సుందరయ్య పార్క్ నుండి ఇందిరాపార్క్ వరకు విద్యార్థి మార్చ్ నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిపిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్,వంశీ, కిరణ్, దయాకర్,మహేష్,నంతోష్, విక్రమ్,బాలు,మనోజ్, రమేష్,రాజేందర్, బాను,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడాల అశోక్ కుమార్ మృతి సహకార రంగానికి తీరని లోటు

### -మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

### -అశోక్ కుమార్ చిత్రపటం వద్ద నివాళర్పించిన చైర్మన్, పాలకవర్గ సభ్యులు, పలువురు ప్రముఖులు

**నీలగిరి వార్త , జూలై 09:**

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శిగా విశిష్ట సేవలందించిన కీ.శే. మామిడాల అశోక్ కుమార్ మృతి సహకార రంగానికి తీరని లోటని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథనిలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, అశోక్ కుమార్ రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసి అందరి అభిమానాన్ని చురగొన్నారని పేర్కొన్నారు. 17 సంవత్సరాలుగా సహకార సంఘం లో విధులు నిర్వహిస్తున్నాడని, సంఘ కార్యదర్శిగా ఈ ప్రాంత రైతాంగానికి ఎన్నో సేవలు అందిశీచారని అన్నారు. అశోక్ కుమార్ సౌమ్యుడు, మంచి ఆలోచనాపరుడు, ఓర్పుమంతుడని, ఉద్యోగ నిర్వహణలో అశోక్ అకాల మరణం చెందడం బాదాకరమని అన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ల సహాయ సహకారాలతో అశోక్ కుమార్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. అశోక్ కుమార్ కుటుంబం ఈ భాదను తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్ధించారు. మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ అశోక్ కుమార్ ఆకస్మిక మృతి ఈ ప్రాంత రైతులకు తీరని లోటని, తమ పార్టీ ద్వారా అశోక్ కుటుంబానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. టీజీఈఅర్సి సలహాదారు శశిభూషణ్ కాచే మాట్లాడుతూ అశోక్ కుమార్ గుండె పోటుతో మరణించడం బాధాకరమని అన్నారు. సంఘాన్ని ఆర్థికంగా పరిపుష్టి సాధింప చేయడంలో అశోక్ కృషి ఎనలేనిదని అన్నారు. ఏ ఉద్యోగి అయిన విధి నిర్వహణలో ఒత్తిడిని జయించాలని, ఉద్యోగంలోని సమస్యలను వ్యక్తిగత సమస్యగా భావిశీచరాదని అన్నారు. సభలో పాల్గొన్న సంఘ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు, పలువురు



నాయకులు అశోక్ కుమార్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ భగవంతుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, ఉడుత మాధవి- పర్వతాల్ యాదవ్, దాసరి లక్ష్మి-మొండయ్య, మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ, డిఈ సందేబోయిన శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎక్కటి అనంత రెడ్డి, నాయకులు గడ్డం పోషం, వేల్పుల గట్టయ్య, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, బెజ్జంకి సదానంద్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, పైడాకుల రాకేశ్, గుడెల్లి మధుమోహన్, నారమల్ల చిన్నయ్య, మోతుకూరి సాగర్, రాగం అశోక్, పలువురు నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### -ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు

### -ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన

**నీలగిరి వార్త జూలై 09 :**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన అన్నారు. గురువారం మంథనిలోని బాలికల, బాలుర కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో కళాశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పనులను చేపడుతున్నామన్నారు. గత సంవత్సరంలో చేపట్టిన అడ్మిషన్ల కన్నా ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలన్నారు. అధ్యాపకులు విద్యార్థుల సంఖ్యను పెంచేలా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ఉంటేనే కళాశాలలు నిలబడతాయని, విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల నోట్ బుక్సను తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు బాలోజీ, ఉషా అధ్యాపకులు ఉన్నారు.



# ఖైర్గూడ ఓసిపి వద్ద మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

### “తాడిచెర్ల II మైన్ కేటాయింపుతో 1200 మందికి ఉపాధి”

**నీలగిరి వార్త ,09జూలై 2026**

రెబ్బెన మండలంలోని గోలేటి ఏరియాలో గల ఖైర్గూడ ఓపెన్ కాస్ట్ మైన్ వద్ద తాడిచెర్ల II కొల్ మైన్ ను నిబంధనలను పక్కన పెట్టి ఎటువంటి వేలం లేకుండా సింగరేణి సంస్థకు కేటాయించిన సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థను బలోపేతం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా కృషి చేస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థకు తాడిచెర్ల II మైన్ కేటాయించడంతో 1200 మందికి అదనంగా ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, భాజపా జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరిగేల నాగేశ్వర్ రావు, కొట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగేల మల్లిఖార్జున్, అత్మ నిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్, కోశాధికారి కొలిపాక కిరణ్ కుమార్, చెపూరి నవిన్ గౌడ్, గుల్బం చక్రపాణి, సొల్లు లక్ష్మి సునీల్ చౌదరి, బాలక్రిష్ణ, మండల అధ్యక్షులు మల్రాజ్ రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మతం మారాలని బలవంతం ఇష్టం లేక

**నీలగిరి వార్త జులై 9 గురువారం.**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో జూలై 2వ తేదీన రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న రవికుమార్, శిరీష దంపతుల కేసులో మత మార్పిడి, ఆర్థిక మోసం కోణాలు వెలుగులోకి వచ్చాయి. పక్కింటి వెంకట్, ప్రమీల దంపతులు తమను మతం మారాలని వేధించడంతో పాటు రూ. 20 లక్షల విలువైన నగలు తాకట్టు పెట్టించి వ్యాపారంలో మోసం చేయడమే దంపతుల బలవన్మరణానికి కారణమని పోలీసులు తేల్చారు. ముఖ్యంగా మృతుల కుమారులు, శిరీష తల్లిదండ్రులను విచారించగా.. ఈ విస్తుపోయే విషయా లు వెలుగులోకి వచ్చాయి. ఆత్మహత్యకు ముందు కూడా నిందితుడితో దంపతులు అరగంట పాటు ఫోన్‌లో మాట్లాడారని, ప్రస్తుతం నిందితులు ఇద్దరూ ఇళ్లకు తాళాలు వేసి పరారయ్యారని పోలీసులు వెల్లడించారు.ఐదు రోజుల క్రితం ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో దంపతులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటనలో ఊహించని, అత్యంత షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. బియ్యం వ్యాపారం చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో ఎంతో సంతోషంగా సాగిపోతున్న ఆ కుటుంబాన్ని పక్కింటి దంపతులే మానసికంగా, ఆర్థికంగా వేధించి ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. మతం మారాలంటూ వాళ్లు చేసిన తీవ్రమైన ఒత్తిళ్లు, అది కుదరకపోవడంతో వ్యాపా రం పేరిట ఏకంగా రూ. 20 లక్షలు వసూలు చేసి మోసగించడం వల్లే రవికుమార్, శిరీష దంపతులు బలవన్మ రణానికి పాల్పడ్డా రని పోలీసులు నిర్ధారిం చారు. ముఖ్యం గా మృతుల కుమారులు సుశాంత్, విద్వాన్స్ , అలాగే శిరీష తల్లిదండ్రుల నుంచి పోలీసులు వివరా లు సేకరిం చగా ఈ విస్తుపోయే విషయాలు వెల్లడి అయ్యాయి. మృతులు రవికుమార్, శిరీష దంపతులకు వారి పక్కింట్లో నివసించే వెంకట్, ప్రమీల దంపతులతో మంచి పరిచయం ఉండే ది. అయితే ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న వెంకట్ దంపతులు.. రవికుమార్ కుటు ంబంపై మతం మారా లంటూ చెప్పడం ప్రారంభించారు. తమ మతంలోకి మారి, ప్రతీ ఆదివారం చర్చికి రావాల ంటూ రవికుమార్ దంప తులపై నిరంత రం ఒత్తిడి తెచ్చేవారు. మృదు స్వభావి అయిన రవికుమార్ అప్పుడప్పుడు వారి మాట కాదనలేక భార్యతో కలిసి ప్రార్థనలకు వెళ్లినా.. పూర్తిగా మతం మారడం తమకు ఇష్టం లేదని భార్య శిరీష ఖరాఖండీగా తేల్చి చెప్పింది. ఈ మత మార్పిడి వ్యవహారం కాస్తా రవికుమార్, శిరీషల మధ్య కూడా అప్పుడప్పుడు చిన్నపాటి వాగ్వాదాలకు కారణమైంది.మతం మారలేదని రూ. 20 లక్షల మోసం శిరీష మతం మారేందుకు ఒప్పుకోకపోవడంతో వెంక ట్, ప్రమీల దంపతులు మరో వికృత పథకానికి తెరతీశారు. రెడీమిక్స్ కాంక్రీట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని రవికుమార్ దంపతు లను నమ్మించారు. ఎలాగూ మతం మారలేదు కదా.. కనీసం వ్యాపా రంలోనైనా కలిసి పని చేద్దామని భావిం చిన రవికుమార్.. తన భార్య ఒంటిపై ఉన్న బంగారు నగలను బ్యాంకులో తాకట్టు పెట్టారు. అలా సమకూరిన రూ. 20 లక్షల నగదును వెంకట్ చేతిలో పెట్టి రెడీమిక్స్ వాహనాన్ని కొనుగోలు చేయించారు. ఒప్పందం ప్రకారం నెలకు రూ. 20 వేల ఆదాయం ఇస్తామని చెప్పిన వెంకట్.. కేవలం రెండు మూడు నెలలు మాత్రమే ఇచ్చి ఆ తర్వాత చేతులెత్తేశాడు. అటు చూస్తే బ్యాంకులో పెట్టిన బంగారానికి వడ్డీలు పెరిగిపోతుండటం, ఇటు పక్కింటి వాళ్లు డబ్బులు ఇవ్వకపోవ డంతో రవికుమార్ దంపతులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు ఇల్లు ఖాళీ చేసినా వదలని పైశాచికత్వం పక్కింటి వారి వేధింపులను భరించలేక రవికుమార్.. తమ సొంత ఇల్లు ఖాళీ చేసి వేరే ప్రాంతానికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇంట్లోని సామాన్లన్నీ మూటలు కట్టి సిద్ధం చేసుకున్నారు. అయితే జూలై 2వ తేదీ సాయంత్రం ఘట్కేసర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లోకి వెళ్లిన దంపతులు.. ఆత్మహత్యకు సరిగ్గా అరగంట ముందు కూడా నిందితుడు వెంకట్‌తో ఫోన్‌లో సుదీర్ఘంగా మాట్లాడినట్లు పోలీసులు కాల్ డేటా ఆధారంగా గుర్తించారు. ఆ ఫోన్ కాల్ ముగిసిన వెంటనే మనస్తాపంతో రవికుమార్, శిరీష దంపతులు ఒకరినొకరు హత్తుకుని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. కాగా దంపతుల మరణవార్త తెలియగానే నిందితులు వెంకట్, ప్రమీల తమ ఇంటి కి తాళాలు వేసి పరారయ్యారు. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



# గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి.

## ఎమ్మెల్యే జీ ఎస్ ఆర్

**నీలగిరి వార్త , జూలై 09:**

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతి అభివృద్ధి ప్రణాళికలు అంశంపై చిట్యాల, కొత్తపల్లి గోరి, రేగొండ, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అవగహన సదస్సును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఉపయోగపడే ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతిలు ఆదాయ వనరులు సొంతంగా సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాల నుండి దేశ, విదేశాలలో నివసిస్తున్న ప్రముఖులు ద్వారా గ్రామాలు అభివృద్ధికి నిధులు సమకూర్చుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పోటీతత్వంతో కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 320 కోట్లతో మొరంచపల్లి వాగుపై చెక్ డ్యామ్ లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పంట కాలువలు సిమెంట్ లైనింగ్ కొరకు 55 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. టిబిఎం 38 ద్వారా 44700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు లీడ్ తీసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు ప్రణాళికలు తయారు చేయాలని, అట్టి ప్రణాళిక సంవత్సరం వారీగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల ప్రణాళికలు కనుగుణంగా జిల్లా స్థాయి ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలిపారు. మిషన్ భగీర ద్వారా మంచినీటి సరఫరా చేయాలని ఎక్కడైనా నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనట్లయితే ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచినీటి సమస్య ఎట్టి పరిస్థితిలోను నీటి ఎద్దడి రావోద్దని స్పష్టం చేశారు. తడి, పొడి వ్యర్థాలు నిర్వహణ 16 ఆర్థిక సంఘం నిధులు వినియోగం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాల నుండి అభివృద్ధి జరగాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఇట్టి శిక్షణ కార్యక్రమాలను వినియోగించి గ్రామాలు అభివృద్ధిని సాధించాలని సూచించారు. జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అట్టి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతను బట్టి మొదటి, రెండవ, మూడు సంవత్సరాలలో పరిష్కరించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ఆయా మండలాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పారమిత హెరిటేజ్ పాఠశాలలో నమూనా ఎన్నికలు నిర్వహణ





**కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం జూలై 09నీలగిరి వార్త**

పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి మంత్రి మండలి ఎన్నికలను గురువారం ఘనంగా నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు క్రీడలు, క్రమశిక్షణ, సాంస్కృతిక విభాగాల లీడర్లు, డిప్యూటీ లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే బూత్ అధికారులు, ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించడం విశేషం. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ప్రజాస్వామ్యంలో ఓటు విలువను విద్యార్థులకు వివరించి, నాయకత్వ లక్షణాల పెంపు ప్రజాస్వామ్య విలువల అవగాహన కోసం ఇటువంటి ఎన్నికలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు , ప్రధానోపాధ్యా యులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్, ఎస్పీ.

**నీలగిరి వార్త , జూలై 09:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె. జీవన్ కుమార్ ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న వివిధ కోర్టు కేసుల పురోగతిపై చర్చించారు. కేసుల త్వరితగతిన పరిష్కారానికి, న్యాయ ప్రక్రియ మరింత వేగవంతం కావడానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల పాల్గొన్నారు.






# గిరిజనులకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలి







**మాదారం పోలీస్ స్టేషన్ తనిఖీలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**గిరిజనులకు చేరువయ్యే పోలీసింగ్‌పై దృష్టి, సాంకేతిక సేవలను ప్రజలకు విస్తరించాలన్న సీపీ**

**నీలగిరి వార్త:తాండూర్**

విస్తారమైన గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు సేవలందిస్తున్న మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మరింత స్నేహపూర్వకంగా, అందుబాటులో ఉండే పోలీసింగ్ అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక సేవలను ప్రజలకు చేరువ చేస్తూ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మత్తు పదార్థాల నియంత్రను ఆదేశించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మంచిర్యాల జోన్‌లోని మాదారం పోలీస్ స్టేషన్‌ను కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జోన్ డీసీపీ ఎ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, తాండూర్ సీఐ దేవయ్య, ఎస్ఐ సౌజన్య ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తనిఖీలో భాగంగా స్టేషన్ పరిసరాలు, కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, పోలీస్ వాహనాల నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థ, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలీస్ వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, ట్రాఫిక్ కోన్స్, క్రైమ్ ప్రచించారు. కంట్రోల్ రూమ్ స్పందన తీ పోలీస్ కమిషనర్, గిరిజనుల తో సున్నితంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను అర్థం చేసుకుని పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని ఎస్ఐ, సీఐలకు సూచించారు. సీసీటీఎన్ఎస్, హాక్ ఐ, టీఎస్ కాప్ వంటి సాంకేతిక సేవలను సమర్థంగా వినియోగించడంతో పాటు పాస్‌పోర్ట్ ధ్రువీకరణ, ఆన్‌లైన్ ఫిర్యాదులు, ఇతర సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల భద్రత, చిన్నారుల రక్షణ కోసం ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. సైబర్ నేరాల నివారణ, సీసీ కెమెరాల ప్రాధాన్యం, రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు నిరంత రం అవగాహన కల్పించాలని ఆదేశిం చారు. అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నియంత్రణతో పాటు ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వెంటనే స్పందించేలా అత్యవసర కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.తనిఖీ అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాదారం పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిశుభ్రత, సౌకర్యాలు, పనితీరు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ ఎస్ఐ, సీఐతో పాటు తాండూర్ ఎస్సై ప్రసాద్ రావు స్టేషన్ సిబ్బందిని అభినందించారు.

# 13న మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట నిరసన..

## 15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మల్కాజిగిరి నియోజకవర్గ కన్వీనర్ జే. సుధాకర్ తెలిపారు. ఈ నెల 13న మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు, 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డులు నిమ్స్ ఆసుపత్రిలో మాత్రమే ఉపయోగపడుతున్నాయని, ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు కావడం లేదన్నారు. అందువల్ల జర్నలిస్టులందరికీ కొత్త హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికీ నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే పంపిణీ చేయాలని, వాటి ఆలస్యంతో బస్ పాస్‌లు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. జర్నలిస్టులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయడంతో పాటు, వారి పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా వెంటనే జీవో జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జే. సుధాకర్ కోరారు. 13, 15 తేదీల్లో జరిగే ఆందోళన కార్యక్రమాల్లో జర్నలిస్టులు పెద్ద



ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# హాపీజ్పేట్అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధికి శంఖు స్థాపన

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫిజ్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ స్మశాన వాటికకు 90 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు పిఎసి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆర్కే పూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో నిధులు కేటాయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరి లింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, మిర్యాల ప్రీతం అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవ్, పార్నంది గోపాల్, పార్నంద్ యాదగిరి, మేకల సీతారాం, మేకల నరేందర్, మల్లని జ్ఞానేశ్వర్, మల్లని బాబి, ఉప్పరి వినోద్, రాధాకృష్ణ, బాలింగ్ గౌతమ్ గౌడ్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ సీనియర్ నాయకుడు అమరం కృష్ణారెడ్డి మృతి పట్ల బండి రమేష్ నివాళి.





**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

బేగంపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమరం కృష్ణారెడ్డి గురువారం పరమపదించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి తనయుడు శ్రీనివాస్ రెడ్డిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, అమరం కృష్ణారెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో ఎంతోకాలం సేవలందించిన సీనియర్ నాయకుడని, ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. దివంగత అమరం కృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, రమేష్, కరుణాకర్, విశాల్, భరత్, ఆలీ, సుజిత్ గౌడ్, అరుణ్, సురేష్, రమాదేవి, సురేష్ బాబు, అభిషేక్ తదితరులు పాల్గొని అమరం కృష్ణారెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

## రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్

**కమాన్ పూర్ నీలగిరి వార్త .జూలై 9.**

సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే యాజమాన్యం పరిష్కరించాలని బిజెపి తెలంగాణ కార్మిక సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి సంస్థ రామగుండం డివిజన్ రెండు లో గత 11 రోజులుగా సింగరేణి అధికారులు చేస్తున్న సమ్మెకు దేవేందర్ పటేల్ సంఘీభావం తెలిపారు. ఇందులో వి తిరుపతి, ఎం శ్రీనివాస్, కే లక్ష్మణరావు, పి రామ్ కిషోర్, పి సాయి కృష్ణ, జి ప్రదీప్ లు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సందర్భంగా దేవేందర్ పటేల్ మాట్లాడుతూ సింగరేణి అధికారులు సమ్మె చేస్తున్న యాజమాన్యం ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రతి కార్మికునికి అండగా ఉండడమే తమ ధ్యేయమని అన్నారు. కార్మికులపై యజమాన్యాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేపూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# యశోద హాస్పిటల్స్ లో ట్రామా పేషెంట్ కి అడ్వాన్స్ డ్ ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ సర్జరీ..

**అనంతపురం నీలగిరి వార్త ..**

ఆంధ్రప్రదేశ్ అనంతపురం యశోదా హాస్పిటల్స్ లో32 ఏళ్ల ట్రామా పేషేంట్‌కి అడ్వాన్స్‌డ్ ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ సర్జరీ ద్వారా మూత్ర విసర్జనపై నియంత్రణను విజయవంతంగా పునరుద్ధరించారు. యశోద హాస్పిటల్స్‌లోని యూరాలజీ విభాగం, గాయం కారణంగా స్పింక్టర్ దెబ్బతిని నిరంతరం మూత్రం లీక్ అయ్యే (యూరినరీ ఇన్‌కంటినెన్స్) సమస్యతో బాధపడుతున్న 32 ఏళ్ల పేషేంట్‌కి అడ్వాన్స్‌డ్ ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ (ఏ యు ఎస్) ఇంప్లాంటేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లాకు చెందిన పేషేంట్, ప్రమాదం కారణంగా స్పింక్టర్ దెబ్బతినడంతో తీవ్రమైన మూత్రం లీకేజీ మరియు మూత్రాశయంపై నియంత్రణ కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య అతని దినచర్యను, ఆత్మవిశ్వాసాన్ని మరియు మొత్తం జీవన ప్రమాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. నిపుణులైన యూరాలజీ బృందం సమగ్రంగా పరీక్షించిన తర్వాత, ఈ పేషేంట్‌కి జనరల్ అనస్థీషియా కింద ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ ప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను చేశారు. అత్యంత ప్రత్యేకమైన ఈ శస్త్రచికిత్సను సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ, రోబోటిక్ సర్జరీ మరియు క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఎన్ నేతృత్వంలో, డాక్టర్ ఉపేంద్ర చౌదరి పి, డాక్టర్ గుత్తికొండ వరుణ్ , డాక్టర్ డి వసంత్ ల బృందం విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రక్రియలో మూత్ర విసర్జన నియంత్రణను పునరుద్ధరించడానికి, మూత్రనాళం (యురేత్రా) చుట్టూ అధునాతన ' విక్టో ఆర్టిఫిషియల్ స్పింక్టర్ సిస్టమ్'ను అత్యంత జాగ్రత్తగా అమర్చారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ఆసుపత్రిలో ఉన్న సమయంలో పేషేంట్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగంగా కోలుకున్నారు. శస్త్రచికిత్స తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, తదుపరి ఫాలో-అప్ కన్సల్టేషన్లను షెడ్యూల్ చేసి నిలకడైన ఆరోగ్య స్థితిలో పేషేంట్‌ని డిశ్చార్జ్ చేశారు. ఈ చికిత్సా ప్రక్రియ గురించి హైదరాబాద్, హైటెక్ సిటీ , యశోద హాస్పిటల్స్ యూరాలజీ , రోబోటిక్ సర్జరీ సీనియర్ కన్సల్టెంట్ , క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఎన్ మాట్లాడుతూ గాయం కారణంగా స్పింక్టర్ దెబ్బతిని మూత్రం లీక్ అయ్యే సమస్య, పేషేంట్లను ముఖ్యంగా యువకులను శారీరకంగా, మానసికంగా మరియు సామాజికంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది. ఇలాంటి సందర్భాల్లో తీవ్రమైన యూరినరీ ఇన్‌కంటినెన్స్‌కు 'ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్' ఇంప్లాంటేషన్‌ను అత్యుత్తమ చికిత్సగా పరిగణిస్తారు. అధునాతన శస్త్రచికిత్సా నైపుణ్యం మరియు కచ్చితమైన పద్ధతులతో, పేషేంట్లు తమ నియంత్రణను, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడంతో పాటు వారి జీవన ప్రమాణాన్ని గణనీయంగా మెరుగుపరచడంలో మేము సహాయపడగలము" అని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో నమోదైన విక్టో ఆర్టిఫిషియల్ స్పింక్టర్ సిస్టమ్‌ను ఉపయోగించిన మొదటి కేసు ఇదే. ఈ పరికరం గతంలో అందుబాటులో ఉన్న కృత్రిమ యూరినరీ స్పింక్టర్ సిస్టమ్‌లకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. అంతేకాకుండా పరికరానికి సంబంధించిన దుష్ప్రభావాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. దీనిని విజయవంతంగా అమర్చడం అనేది యూరినరీ ఇన్‌కంటినెన్స్ నిర్వహణలో ఒక ముఖ్యమైన పురోగతి. ఇది పేషేంట్లకు తక్కువ ఖర్చులో మరియు సురక్షితమైన




చికిత్సా ఎంపికను అందిస్తుంది. ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ ఇంప్లాంటేషన్ అనేది ప్రమాదం, శస్త్రచికిత్స లేదా నరాల సంబంధిత సమస్యల తర్వాత స్పింక్టర్ పనిచేయకపోవడం వల్ల వచ్చే తీవ్రమైన యూరినరీ ఇన్‌కంటినెన్స్ ఉన్న పేషేంట్ల కోసం రూపొందించబడిన ఒక అధునాతన రీకన్‌స్ట్రక్టివ్ యూరలాజికల్ ప్రక్రియ. ఈ పరికరం ఆరోగ్యకరమైన యూరినరీ స్పింక్టర్ లాగానే పని చేస్తుంది, దీని ద్వారా పేషేంట్లు తమ మూత్రాశయంపై నియంత్రణను సమర్థవంతంగా తిరిగి పొందగలుగుతారు. యశోద హాస్పిటల్స్‌లోని యూరాలజీ విభాగం, మినిమల్లీ ఇన్వేసివ్, రోబోటిక్, రీకన్‌స్ట్రక్టివ్ మరియు అధునాతన ఎండోయూరలాజికల్ ప్రక్రియలలో ఉన్న నైపుణ్యంతో సంక్లిష్టమైన యూరలాజికల్ సమస్యలకు సమగ్ర సంరక్షణను అందిస్తుంది. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గురించియశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం మరియు బలమైన యాజమాన్యం కింద, యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా ఎదిగింది. పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా, అరుదైన మరియు క్లిష్టమైన ప్రక్రియల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ, యశోద గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగనిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందిస్తోంది. హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్‌కు సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్ మరియు హైటెక్ సిటీలలో 4 స్వతంత్ర ఆసుపత్రులు ఉన్నాయి, వీటిలో మొత్తం 4000 బెడ్ల సామర్థ్యం ఉంది. నాణ్యత, అద్భుతమైన సేవలు , పేషెంట్ల పట్ల సానుభూతిని నిరంతరం కొనసాగిస్తూ, యశోద గ్రూప్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను తక్కువ ధరలకే అందిస్తోంది. ఇందులో భాగంగానే అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సలను సైతం సామాన్యులకు అందుబాటులోకి తీసుకువస్తోంది.

# సింగరేణి నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆర్జీ-1 జీఎం ఆఫీస్ ముట్టడి..!

## తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం మద్దెల శ్రీనివాస్ హెచ్చరిక..!

**నీలగిరి వార్త . గోదావరిఖని,**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల రక్షణ, పెండింగ్ వేతనాల సాధన కోసం తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం (రి.నెం: 2430) ఆధ్వర్యంలో నిరవధిక పోరాటానికి సిద్ధమవుతున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రెండు రోజుల నుండి నర్సరీ గేటు ముందు కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతిస్తూ హాజరై మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రధాన డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. పండుగ రోజుల్లో విధులకు హాజరైన వారికి పీహెచ్‌డీ మరియు డబుల్ మాస్టర్ సౌకర్యం కల్పించాలి సంస్థలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి. కార్మికుల పీఎఫ్ (ర్మాఖీ) డబ్బులను నేరుగా వారి వ్యక్తిగత అకౌంట్లలోనే జమ చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం హై పవర్ కమిటీ వేతనాలు, ఉద్యోగ భద్రతను వెంటనే అమలు చేయాలి. నర్సరీ కార్మికులు ఎదుర్కొంటున్న ఉపాధి సమస్యలపై మద్దెల శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం వెంటనే క చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు కొత్త టెండర్ ఆర్జీ-1 నర్సరీ కార్మికులకు తక్షణమే కొత్త టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి. టెండర్ వచ్చే వరకు కార్మికులందరినీ విధుల్లోకితీ సుకోవాలి. శ్రీరాంపూర్ నర్సరీ కార్మికులకు 1000 మాస్టర్స్ ఇచ్చి ఉపాధి కల్పించినట్లే, ఆర్జీ-1 నర్సరీ కార్మికులకు కూడా అదే రీతిలో ఉపాధి చూపాలి. కొత్త టెండర్ వచ్చే లోపు ఐఈడీ లేదా సివిల్ విభాగాల్లో మిగిలి ఉన్న మాస్టర్స్‌ను వీరికి కేటాయించి ఉపాధిని కొనసాగించాలి. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి నర్సరీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే, సింగరేణి వ్యాప్తంగా ఉన్న నర్సరీ కార్మికులందరినీ ఏకం చేసి ఆర్జీ-1 జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని మద్దెల శ్రీనివాస్ స్పష్టం చేశారు.



### శ్రీ మఠంలో

## బంగారు పల్లకి లో మృత్తిక బృందావనం ఊరేగింపు, సువర్ణ పల్లకి సేవ

### భక్తులతో కిక్కిరిసిన శ్రీ మఠం ప్రాంగణం

**మంత్రాలయం జులై 9 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శ్రీ రాఘవేంద్ర స్వామి కి ఎంతో ప్రీతికరమైన గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దివాన్ సుజయీంద్ర ఆచార్, బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తిక బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం సెక్యూరిటీ ఇంచార్జీ రమేష్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ పోలీసు అభ్యర్థులకు న్యాయం చేయాలి

**కరీంనగర్ రూరల్ జూలై 09 నీలగిరి వార్త**

స్థానిక కరీంనగర్ జిల్లాలో గీతాభవన్ చౌరస్తాలో సామాజిక కార్యకర్త కోట శ్యామ్ కుమార్ ఆద్వర్యంలో పోలీసు జాబ్ నోటిఫికేషన్ లో జరుగుతున్న అన్యాయాలపై నిరుద్యోగ నిరసన కార్యక్రమం జరిగింది. అందులో నిరుద్యోగ పోలీసు యువత మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇటీవల విడుదల కానున్న నోటిఫికేషన్ పూర్తి స్థాయిలో 20,000 ఉద్యోగాలు భర్తీ చేయాలని మరియు అభ్యర్థుల వయో పరిమితిని పెంచాలని మరియు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బెల్లపు కరుణాకర్ మరియు అన్నమల్ల సురేష్ అభ్యర్థులు శ్రీకాంత్, బాలు , సాయి , మహిళ అభ్యర్థులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల, మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ లను

### మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను వరంగల్ ఎన్ఐటి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి . ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచాన్ని అందజేసి స్వాగతం తెలియజేశారు.





## మట్టెవాడలో నకిలీ లేబుళ్ల దందా

### ఇద్దరు వ్యాపారులను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రముఖ కంపెనీల (ఎక్సో, ఈకో) పేరుతో నకిలీ లేబుళ్ల తయారీ.. రూ.36 వేల పైచిలుకు విలువైన లేబుళ్లు సీజ్.?నకిలీ ఉత్పత్తులకు బ్రాండెడ్ కంపెనీల స్టిక్కర్లు అంటించి మార్కెట్లో విక్రయాలు.. కస్టమర్లకు మోసం.పిన్నవారి వీధికి చెందిన నిందితులు రాజ్‌పురోహిత్ కిరణ్, కందుకూరి శివకుమార్‌లను అదుపులోకి తీసుకున్న అధికారులు.పట్టుబడిన నకిలీ సామగ్రిని, నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మట్టెవాడ పోలీసులకు అప్పగింత.



# వాడపల్లి ఇసుక ర్యాంపులో అరాచక పర్వం యథేచ్ఛగా అక్రమ రవాణా, ప్రశ్నించిన మీడియాపై దాడులు








**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లి ఇసుక ర్యాంపు ప్రస్తుతం అక్రమ రవాణాకు, అధికార అహంకారానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ సాగుతున్న ఈ ఇసుక దోపిడీపై అటు అధికారులు, ఇటు రాజకీయ నేతలు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో అరాచకాలు తారస్థాయికి చేరాయి.వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు, రవాణా అత్యంత పారదర్శకంగా జరగాలి. కానీ, వాడపల్లిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. డివైజర్లు, బిల్లింగ్ ప్రక్రియ అంతా ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ నుంచి తప్పి, పూర్తిగా ర్యాంపు నిర్వాహకుల కనుసన్నల్లోనే నడుస్తోంది. ఎలాంటి బిల్లులు లేకుండానే అక్రమంగా లారీలను తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నా రు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు ఇసుక సరఫరా జరగాలి కానీ పగలు రాత్రులు తేడా లేకుండా నిత్యం ఇసుక రవాణా జరుగుతుంది ప్రతిరోజు లారీలు అధిక లోడుతో రోడ్డుపైకి వస్తున్నాయి దీంతో రోడ్లు పూర్తిగా పాడైపోయి రోడ్లు పక్కన ఇసుక పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురి అవుతున్నారు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్దలే హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఒకే బిల్లును ఉపయోగించి రోజుకు పదుల సంఖ్యలో లారీలను రవాణా చేస్తున్నా, అధికారులు తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తుండటం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. ఈ అక్రమ దందాపై ఆధారాలతో సహా ప్రశ్నించడానికి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై ర్యాంపు నిర్వాహకులు దాడులకు యత్నించడం గమనార్హం. కేవలం దాడులకే పరిమితం కాకుండా, విలేకరులను బూతులతో దూషిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం అక్కడ నెలకొన్న అరాచక పరిస్థితికి అద్దం పడుతోంది. ఈ అక్రమాలకు పరాకాష్టగా, బాధ్యతాయుతమైన ఎంపీపీ పదవిలో ఉన్న కాకర్ల నారాయుడు చట్టాన్ని గౌరవించాల్సింది పోయి, ర్యాంపు నిర్వాహకులకు వత్తాసు పలుకుతూ మీడియాపైనే నోరు పారేసుకోవడం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమైంది. ఇసుక దందా తమ ఇష్టమని, ర్యాంపుల వైపు వస్తే అంతుచూస్తామంటూ ఏకంగా ఫోన్ చేసి మరీ ఆయన బెదిరింపులకు దిగడం ఆయన అధికార అహంకారానికి నిదర్శనమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజా ప్రతినిధి స్థాయిలోనే మీడియాపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం, అధికారుల నిర్లక్ష్య వైఖరి వెరసి వాడపల్లి ఇసుక ర్యాంపు వ్యవహారం ఇప్పుడు జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, తక్షణమే ఉన్నతాధికారులతో విచారణ జరిపి, ఈ ఇసుక మాఫియా వెనుక ఉన్న వారితో పాటు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్యూమరేషన్ ఫారములు నింపుతూ ప్రజల మన్నన పొందుతున్న యువకులు





### ఓటు విలువ తెలుసు కాబట్టి ప్రజలతో మమేకం..

**జమ్మికుంట, నీలగిరి వార్త జూలై 9..**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నాలుగవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టింకురాల కిషోర్, మడిపోజు రాజేష్, అనే యువకులు ఎన్యుమరేషన్ ఫారం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగమైన ఏన్యూమరేషన్ ఫారం ప్రాముఖ్యతను వివరించారు ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని అవసరమైన పత్రాలను సమర్పి ంచి ఓటరు జాబితాలో పేరు సరిగా ఉండేలా చూసుకోవాలని సూచిం చారు. చదువు రాని నిరక్షరాస్యు లకు దగ్గర ఉండి ఫారంలు నింపి వారికి అవగాహ న కల్పించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించా లని వారు కోరారు. ఈ యువకులు చేస్తున్న సహాయానికి వార్డు ప్రజలు వారికి ధన్యావాదాలు తెలియజేస్తూ వారిని ఆదరించారు...

# 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి ఏఐఎస్ఎఫ్.

### ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు.

### ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**నీలగిరి వార్త గోదావరిఖని:**

విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల ను నాలుగు వేలకు కుదించాలనే ఆలోచ నను మానుకోవాలని,విద్యాశాఖకు మం త్రిని కేటాయించాలని, ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను అందించాలని, మధ్యాహ్నం భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మన్న సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ మరియు ఎంఈఓ ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని ,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేసి జిఓ నెంబర్ 7, 8 ,9 లను రద్దు చేయాలని, ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్నం భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలని ,అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు హాస్టల్స్ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసి ఆధునాతన భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బడి బస్సులు నడపాలని ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, ప్రతి పాఠశాలకు కరెంటు ,ఇంటర్నెట్ త్రాగునీరు ,వంట షెడ్లు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించా లని, విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని, విద్యాహక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి ఐదు లక్షల విద్య భరోసా కార్డులు, ఉచిత లాప్టాప్ లు అందించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరల పార్టీ పుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుం డా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల లక్ష్మీప్రసన్న, తడిగొప్పుల అనుప్ సాయి , గుండ్ల సూర్య ప్రకాష్ , అభిషేక్ , వైశాలి చైత్ర తదితరులు పాల్గొన్నారు.

## కుంటపల్లి గ్రామంలో సర్ ప్రక్రియను పరిశీలించిన

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 216,217 లలో జరుగుతున్న సర్ ప్రక్రియను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సందర్భంగా బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహణ, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ గురించి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా బూత్ స్థాయి ఏజెంట్లు నమోదు చేయాలని,ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ పర్యటనలో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), వరంగల్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆయనకు ఆత్మీయ స్వాగతం తెలిపారు. అనంతరం గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమై, వరంగల్ ప్రాంత అభివృద్ధి, విద్యా రంగ పురోగతి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు.అలాగే కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి కూడా ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.



## వివాహ వేడుకలో హాజరై వధు వరులను ఆశీర్వదించిన

జిల్లా బిజెపి నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గురువారం నగరంలోని కళ్యాణ మండపం లో జరుగుతున్న వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన నగర బిజెపి శ్రేణులు జక్కుల కట్టమలు, ఏకైక పుత్రికతో, ముద్ర బోయిన, హరీష్, దేవా శ్రీ, ఆహ్వాని, మేరకు శుభాకాంక్షలు తెలుపుతూ, పర్వతగిరి, మండల్, బిజెపి ఉపాధ్యక్షుడు, తొర్రి లక్ష్మణ్ యాదవ్, జిల్లా నాయకులు కర్నే రవీందర్, కర్నే వాసు శీలం నాగరాజు, గడ్డం లింగమూర్తి, కాని గంటి సంతోష్, నాగేల్లి, యాకన్న, తదితరు పాల్గొన్నారు



## వరంగల్ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 17 మందికి జరిమానా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 17 మంది వాహనదారులకు మెజిస్ట్రేట్ ఏ.కమలాకర్ రూ.16,000 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ కె.సుజాత తెలిపారు. అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మరో ఇద్దరికి రూ.1,000 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు.



## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఎంపీ రవిచంద్ర

నియామక పత్రం అందజేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమితులయ్యారు.ప్రస్తుతం పార్లమెం టరీ పార్టీ ఉప నేతగా వ్యవహరిస్తున్న రవిచంద్రను బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకు ంట్ల చంద్రశేఖర రావు రాజ్యసభలో బీఆర్ ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమించారు. బీసీలతో పాటు బహుజనులు,పార్టీకి రవిచంద్ర అంది స్తున్న సేవలను గుర్తించిన కేసీఆర్ ఆయన్ను రెండో సారి రాజ్యసభకు పంపడం జరిగింది.రాజ్యసభ సభ్యుడిగా ఉన్న డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ శాసనమండలికి వెళ్లడంతో,ఆ స్థానంలో రవిచంద్రను కేసీఆర్ ఎంపిక చేశారు.ఆ తర్వాత కేసీఆర్ ఆశీస్సులతో రెండో సారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.బీఆర్ఎస్ నుంచి రాజ్యసభకు నలుగురు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర ఎన్నికయ్యారు. పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సురేష్ రెడ్డి ఇటీవల రిటైర్ కాగా,ఆ స్థానంలో రవిచంద్రను బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నియమించారు.రవిచంద్ర పదవీ కాలం 2030 ఏప్రిల్ వరకు ఉంది.ఆయన పెట్రోలియం, సహజవాయువు పార్ల మెంటరీ స్థాయీ సంఘం, బొగ్గు,గనుల శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.కే సీఆర్, కేటీఆర్ లకు కృతజ్ఞతలు తెలిపిన రవిచంద్ర తనను పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎంపిక చేయడం పట్ల వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, ధన్యవాదాలు చెప్పారు.బీసీ వర్గానికి చెందిన తనను రాజ్యసభకు రెండు పర్యాయాలు పంపడమే కాకుండా పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడం పట్ల రవిచంద్ర హర్షం వ్యక్తం చేస్తూ తనపై ఉంచిన ఈ గురుతర బాధ్యతను వినమ్రంగా స్వీకరించి,గౌరవిస్తూ తెలంగాణ ప్రజల గొంతును పార్లమెంటులో బలంగా వినిపిస్తానని, పార్టీని మరింత శక్తివంతం చేసేందుకు, కేసీఆర్ ని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.



## ఊకల్ క్రాస్ వద్ద ప్రమాదంగా మారిన రహదారి శుభ్రం చేసిన

గీసుకొండ పోలీసు సిబ్బంది.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్-నర్సంపేట ప్రధాన మార్గంలోని ఊకల్ క్రాస్ వద్ద లారీ పార్కింగ్ స్థలం నుంచి రోడ్డుపైకి చేరిన బురదను గీసుగొండ పోలీసులు తొలగించారు. వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టిన సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ అనిల్ స్థానికుల సాయంతో ఆ బురద,వ్యర్థాలను శుభ్రం చేయించి రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు. మళ్లీ ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తపడాలని యాజమాన్యాలను ఆదేశించి, రహదారులపై ఆటంకాలు కనిపిస్తే తక్షణం సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.



## వరంగల్ పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్లను

మర్యాదపూర్వకంగా కలిసిన.

వరంగల్ డిసిసి అధ్యక్షుడు మొహమ్మద్, మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్, యువజన నాయకుడు కొరవి పరమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గురువారం వరంగల్ నగరానికి విచ్చేసిన తెలంగాణ గవర్నర్ శివప్రసాద్ శుక్ల తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు అట్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన వరంగల్ జిల్లా మొహమ్మద్ అయూబ్ మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్ వరంగల్ యువజన విభాగ అధ్యక్షుడు కొరివి పరమేష్ మొహమ్మద్ కమాలుద్దీన్ వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలవడం జరిగినది



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయూ లక్ష్యం

ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన లక్ష్యమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని టీఎస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.55 ఏళ్ల చరిత్ర కలిగిన పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల అనేక సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో కామన్ టైమ్ టేబుల్ అమలు చేయించామని, గురుకుల సిబ్బందికి త్వరలోనే 010 విధానాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. అలాగే ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందించే చర్యలు కూడా చేపడతామని వెల్లడించారు.కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కటకం రఘు, మండల ప్రధాన కార్యదర్శి గాదె ప్రవీణ్ రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు ఎన్. స్వామి, సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సృజనతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు పాల్గొన్నారు.





## మంత్రి కొండా సురేఖకు క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ నాయకుల డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ దయానంద్ కాలనీలో రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని ఖండిస్తూ వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, మాజీ కార్పొరేటర్లు బోగి సువర్ణ సురేష్, వస్కుల బాబు, 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేణుకోట్ల శివ సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు తెలియకుండా, ఆమె గైర్హాజరీలో దేవాదాయ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం మంత్రి హోదాను అవమానించినట్లేనని తీవ్రంగా విమర్శించారు. అపార రాజకీయ అనుభవం కలిగిన కడియం శ్రీహరి సంబంధిత మంత్రి లేకుండానే సమీక్ష నిర్వహించడం తగదని పేర్కొన్నారు. అనంతరం ఆ చర్యను సమర్థించుకునే ప్రయత్నం చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.ఉమ్మడి రాష్ట్రం నుంచి కొండా దంపతులకు మూడు దశాబ్దాలకుపైగా రాజకీయ అనుభవం ఉందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆసియాలోనే అతిపెద్ద మేడారం జాతరకు రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.అలాగే వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి రూ.100 కోట్లు, బాసర ఆలయానికి రూ.200 కోట్లు, కాళేశ్వరం ఆలయానికి రూ.200 కోట్లు, భద్రాద్రి శ్రీరామాలయానికి రూ.200 కోట్లు, వరంగల్ భద్రకాళి ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ఓర్వలేక కొందరు కావాలనే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.కొండా దంపతులు పదవుల కోసం రాజకీయాలు చేయలేదని, ప్రజల కోసం అవసరమైతే మంత్రి పదవులను కూడా త్యాగం చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ దేశంలోనే



అరుదుగా ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికై, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆ పదవికి రాజీనామా చేశారని తెలిపారు. పేద ప్రజల సేవే వారి రాజకీయ లక్ష్యమని పేర్కొన్నారు.ఇప్పటికైనా కడియం శ్రీహరి తన చర్యపై మంత్రి కొండా సురేఖకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వస్కుల బాబు, జారతి రమేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, సందేలా లాజర్,సద్దాం, గూడా శారదా, గూడా మహేందర్,క్యాతం రవీందర్,రామకృష్ణ, రమ్య జస్వంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా సమర్థవంతంగా అమలు చేయాలి

**ప్రతి రంగంలో నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి.**

**రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర గవర్నర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వందే మాతరం, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల చారిత్రక నేపథ్యం, అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య--ఆరోగ్య సేవలు, వ్యవసాయం, మౌలిక వసతులు, ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపడుతున్న భద్రత తదితర చర్యలను పోలీస్ కమిషనర్ శ్వేత వివరించారు. సమీక్ష సందర్భంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం అమలు, టీబీ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, స్క్రీనింగ్ క్యాంపులు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరుపై గవర్నర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ, టీబీ నిర్మూలనకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని, విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధి నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం లక్ష్యంతో అమలయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించామని పేర్కొన్న గవర్నర్, పరిపాలనలో ఎదురయ్యే చిన్నచిన్న లోపాలను ఎప్పటి కప్పుడు సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచిం చారు. జిల్లాల అభివృద్ధికి జిల్లా పరిపాలన, పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సమీక్షలో సమర్పించిన వివరాలను పరిశీలిస్తే ప్రతి రంగంలో మరింత నాణ్యత, సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్న గవర్నర్, ఈ ప్రాంతం పత్తి సాగుకు ప్రసిద్ధి చెందినందున రైతులను అధిక ఆదాయం వచ్చే పంటల సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని సూచించారు. పాలనలో పారదర్శకత అత్యంత కీలకమని, పారదర్శక వ్యవస్థ వల్ల ప్రజలకు, రైతులకు, ప్రభుత్వానికి సమానంగా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధస్సు (Artificial Intelligence - AI) యుగంలోకి అడుగుపెట్టిందని పేర్కొంటూ, ఏఐ అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందన్నారు. భవిష్యత్తులో కొన్ని సవాళు ఉన్నప్పటికీ, దానిని భయపడాల్సిన అవసరం లేదని, ఏఐని మనిషి



సృష్టించాడనే విషయాన్ని గుర్తుంచుకొని, దానిని సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించుకుని పరిపాలన, సేవల నాణ్యతను మరింత మెరుగుప రచుకోవాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో, ప్రతి రంగానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని గవర్నర్ పేర్కొన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తున్న తీరును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయడం అభినం దనీయమని అన్నారు. వర్షాకాలంలో సంక్షేమ హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో అత్యవసర మౌలిక వసతులు, మరమ్మతులు, డ్రైనేజీ తదితర పనుల కోసం ప్రతి జిల్లాకు రూ. కోటి వరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి హాస్టల్‌లో స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, వేడి నీటి సదుపాయం, డ్రైనేజీ నిర్వహణ, విద్యుత్ భద్రత, వంటశాలలు, మరుగుదొడ్ల పరిశు భ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పైకప్పుల లీకేజీలు, దెబ్బతిన్న భవనాలు, నీటి సరఫరా, డ్రైనేజీ తదితర పెండింగ్ మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. హాస్టళ్లలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రి, అత్యవసర వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అత్యవసర నిధులను పారదర్శకంగా, అవసరాలకు అనుగుణంగా వినియోగించి, విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి, "హాస్టళ్లలో చదువుతున్న ప్రతి విద్యార్థి భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రగతి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేసి, హనుమకొండ, వరంగల్ జిల్లాలను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాలుగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లాల ఆదనపు కలెక్టర్లు రవి సంధ్యారాణి, వరంగల్ డీసీపీ ధారా కవిత, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కంపెనీల్లో కార్ల అటాచ్‌మెంట్ పేరుతో భారీ మోసం

**ఏ.జే. మిల్స్ కాలనీ పోలీసుల వలలో మోసగాళ్లు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నెలకు రూ.35 వేల అద్దె ఆశచూపి వాహనాల సేకరణ గుట్టుచప్పుడు కాకుండా ఇతరుల వద్ద తాకట్టు పెట్టి లక్షలు దండుకున్న ముఠా. తెలంగాణ జంక్షన్ వద్ద వాహన తనిఖీల్లో ప్రధాన నిందితుడు శ్యామ్ కుమార్, సోహైల్ అరెస్ట్. మూడు కార్లు, మొబైల్ ఫోన్ స్వాధీనం.?సూత్రధారి శ్యామ్ కుమార్‌పై గతంలోనూ పలు కేసులు. చెన్నారావుపేట, ఇంటేజార్‌గంజ్ పీఎస్‌లలో నేరాల చరిత్ర పట్టుబడిన ఇద్దరు నిందితులకు జ్యుడీషియల్ రిమాండ్. పరారీలో ఉన్న మిగతా ముఠా సభ్యుల కోసం ముమ్మర గాలింపు. ఆర్థిక, సాంకేతిక ఆధారాల సేకరణపై దర్యాప్తు అధికారుల దృష్టి.. మోసపోయిన ఇతర బాధితులను గుర్తించే పనిలో పోలీసులు.





# వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 862 కిలోల గంజాయి దగ్ధం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలోవరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 86 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు 4కోట్ల 31 లక్షల రూపాయల విలువ గల 862 కిలోల గంజాయిని హనుమకొండ జిల్లా, అమ్మవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద దగ్ధం (ఇన్సినరేషన్ పద్ధతి) చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్ శ్రీ అంకిత్ కుమార్ సంక్వార్, ఐపీఎస్, డీసీపీ ఈస్ట్ జోన్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, పి.డేవిడ్ రాజు, ఏసీపీ సీసీఆర్‌బీ, ఇన్స్ స్పెక్టర్లు సంజీవరావు, ఎస్.ఐ నరేష్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో

**సెంట్రల్ గవర్నమెంట్ స్కీం సమర్థ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఎక్స్పోర్ట్ ఆధ్వర్యంలో.**

**కుట్టు శిక్షణ పొందిన 200 మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లాలోని వరంగల్ పట్టణంలో వినాయక గ్రాండ్ హోటల్ లో మహిళలకు కుట్టు శిక్షణ పొందిన మహిళలకు 200 మందికి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ అధ్యక్షతన సర్టిఫికెట్ల పంపిణీ చేపట్టడం జరిగింది ఈ పంపిణీ కార్యక్రమానికి డివిఆర్ సంస్థ అధినేత ఉప్పుల శారద అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కింద. సమర్ధ స్కీం ద్వారా ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఎక్స్పోర్ట్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కొట్టు శిక్షణ వరంగల్ తో పాటు అన్ని జిల్లాల్లో కూడా ఏర్పాటు చేయడం జరిగింది వరంగల్ లో ఐదు సెంటర్లలో సుమారు 500 మందికి ఇప్పటికీ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందనీ వారందరికీ నైపుణ్యత కలిగిన వారందరినీ ఎగ్జామ్తోపాటు ఉత్తీనేత పొందిన వారందరికి సర్టిఫికెట్స్ తో పాటు సారీస్ కూడా పంపిణీ చేయడం జరిగింది. ఇలాంటి భవిష్యత్తులో కూడా కార్యక్రమాలు చేపట్టి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెంట్రల్ గవర్నమెంట్ చేస్తున్న దానికి ఉపయోగపడుతుందని రాబోవు కాలంలో వీరందరికీ కూడా ఉపాధి అవకాశాలు టెక్స్టైల్ పార్కులో ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తాం చెప్పండి వారు అన్నారు. దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ సిటీలో స్టంప్స్ లో ఏర్పాటుచేసిన ఉచిత కొట్టే శిక్షణ కార్యక్రమంలో ఉత్తీర్ణత పొందిన వారి సర్టిఫికెట్ల పంపిణీ తో పాటు బ్యాంకులో రుణాలు కూడా ఇస్తుందని దానితో పాటు మన ఉపాధి అవకాశాలు పెంపొందిం



చుకునేందుకు మన కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని వారం దరికీ గవర్నమెంట్ తప్పకుండా ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పండి రాబోవు కాలంలో గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రతి స్కీమ్ కూడా మా వరంగల్ జిల్లాలో ఉండబడే పేదలకు ఉపయోగించే విధంగా ప్రయత్నం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు కోశాధికారి గశీధే శ్రీనివాస్ గుప్తా యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శిరూప అనిల్ రాష్ట్ర ఆర్గన సెక్రటరీ శ్రీధర్ . ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు చోల్లేటి కళావతి ప్రధాన కార్యదర్శి . గార్లపాటి శ్రీలత ఆర్గనైజింగ్ సెక్రటరీలు సుప్రియ సంపూర్ణ ధనలక్ష్మి ఉపాధ్యక్షురాలు వనజ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు గణేష్ కోశాధికారి సాయి ఎంజీ రోడ్డు సంఘం అధ్యక్షుడు ఇరుకుల రమేష్ దేశాయిపేట అధ్యక్షుడు అనంతుల వీరేందర్ రజిని మాధవ్ సుద్దాల రమేష్. గౌరిశెట్టి శ్రీనివాస్ . పని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ మోతేలో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభం:

**రూ.35 వేల విలువైన స్మార్ట్ టీవీ విరాళంగా అందజేత:**

రామడుగు:నీలగిరి వార్త :

రామడుగు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మోతేలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ (బాలవాటిక) తరగతులను ఘనంగా ప్రారంభించారు. చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు ఆనందదాయకమైన అభ్యాస వాతావరణాన్ని కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ దాత శ్రీ ఊకంటి అమరేందర్ రెడ్డి విద్యార్థుల డిజిటల్ అభ్యాసాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో రూ.35,000 విలువైన స్మార్ట్ టీవీని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ స్మార్ట్ టీవీ ద్వారా విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ విద్యా వీడియోలు ఇంటరాక్టివ్ పాఠ్యాంశాలు అందుబాటులోకి వచ్చి బోధన-అభ్యాస ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యపజాప్రతినిధులు దాతలు గ్రామస్థులు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని శ్రీ ఊకంటి అమరేందర్ రెడ్డి సేవా భావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్మార్ట్ టీవీ విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చి ఆధునిక బోధనకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి భవాని శ్రీ ఊకంటి విజయేందర్ రెడ్డి గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధికి సహకరించాలని మండల విద్యాధికారి జిపివి రంగనాథ్ శర్మ పిలుపునిచ్చారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

**రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల దంపతులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానమును ఈ రోజు సాయంకాలం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా దంపతులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ దంపతులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీ యం. హనుమంతరావు, హనుమకొండ, వరం గల్ జిల్లా కలెక్టర్లు శ్రీమతి చాహత్ బాజ్పాయ్, డా॥ సత్యశారదా దేవి, దేవా దాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమీషనర్ శ్రీ కృష్ణప్రసాద్, ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, వేదపండితులు, అర్ధకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గవర్నర్ గోశాలలో గోవులకు గోగ్రాసం అందించి అనంతరం శంకరాచార్యులను, వల్లభ గణపతులను సేవించి ధ్వజస్తంభము నుండి దేవాలయములోకి ప్రవేశించి దీపారాధన జరిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి అమ్మవారికి విశేష పూజా దికములు, కుంకుమార్చనలు నిర్వహిం పబడ్డాయి. అనంతరం శివాలయంలో భద్రేశ్వరుడిని అభిషేకించిన గవర్నర్ దంపతులకు దేవాలయ మహామండపంలో వేదపండితులచే వేదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు, ప్రసాదములను అందజేశారు. ఎండో మెంట్స్ కమీషనర్ హనుమంతరావు, వరంగల్, హను మకొండ జిల్లాల కలెక్టర్లు ఆలయ ఈ.ఓ శ్రీమతి రామల సునీత అమ్మవారి తైలవర్ణ చిత్రపటమును గవర్నర్ కి సమర్పించగా గవర్నర్ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సపల్ సెక్రటరీ శ్రీ దానకిషోర్, జిల్లా పోలీసు శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నీలగిరి వార్త

వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ -సీతక్క-జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు గురునూలే నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మంత్రి సీతక్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ సంక్షేమం కోసం మంత్రి సీతక్క ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు జాబురె గణేష్, మాజీ ఎంపీపీ కొట్రంగి కిషన్, టౌన్ ప్రెసిడెంట్ మాండోకర్ అనిల్, మాజీ ఉప సర్పంచ్ సెల్వాట్కర్ పెంటు, బంబారా గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజి, కన్నార్గాం గ్రామ సర్పంచ్ కోట్నాక్ భీమ్ రావు, సామెల గ్రామ సర్పంచ్ వాడుగురే సంతోష్, పత్రు కోలే, కాంగ్రెస్ కార్యకర్తలు చునార్కర్ శివాజీ, వాడుగురే లహను, ఉప్రే ధర్మం తదితరులు పాల్గొని మంత్రి సీతక్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు

కరీంనగర్ జూలై 09నీలగిరి వార్త

జిల్లా విద్యాశాఖ అధికారి నరేడ్ల ప్రశాంత్ రెడ్డిని టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం టీఎన్జీవోల నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, టీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, టీఎన్జీవోల కేంద్ర, పట్టణ నాయకులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# మెప్మా వెండి ఫిలిగ్రీ యూనిట్లను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

కరీంనగర్ జూలై 09నీలగిరి వార్త


కరీంనగర్ జిల్లాలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తున్న వెండి ఫిలిగ్రీ తయారీ యూనిట్లను అసిస్టెంట్ కలెక్టర్ (శిక్షణలో) పి. హరి ప్రసాద్ బుధవారం సందర్శించారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. స్వరూపారాణితో కలిసి సప్తగిరి కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లోని యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వెండి ఫిలిగ్రీ కళాఖండాల తయారీ విధానం, మహిళలకు లభిస్తున్న ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్, ఆదాయ వృద్ధిపై మహిళలతో చర్చించారు. కరీంనగర్ వెండి ఫిలిగ్రీ కళకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందని అసిస్టెంట్ కలెక్టర్ పేర్కొంటూ, మార్కెట్ అవకాశాలను విస్తరించడం ద్వారా మహిళల ఆదాయాన్ని మరింత పెంచవచ్చని సూచించారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. స్వరూపారాణి మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సాధికారత కోసం నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్ అనుసంధానం, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను మెప్మా అమలు చేస్తోందని తెలిపారు.



# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

నీలగిరి వార్త

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ బాలరాజు, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది



# వరంగల్ కమిషనరేట్‌లో ముగిసిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గత మూడు రోజులుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూరు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ గురువారం ఘనంగా ముగిసింది. ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ విభాగాల్లో పోటీపడ్డారు.

ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ చేతుల మీదుగా పతకాలు అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం 13 గోల్డ్ మెడల్స్‌తో కలిపి మొత్తం 28 పతకాలను సాధించింది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 12, మహబూబాబాద్ జిల్లా 13, ఖమ్మం 9 పతకాలను సాధించాయి. ఇందులో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు త్వరలో మల్కాజిగిరి కమిషనరేట్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఇలాంటి డ్యూటీ మీట్‌ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. కఠోర సాధన ద్వారా వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచవచ్చని, ముఖ్యంగా వృత్తి నైపుణ్యం సాధించడం ద్వారా విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్లను అధిగమించవచ్చని పేర్కొన్నారు. జోనల్ స్థాయిలో కనబరిచిన ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో కూడా కొనసాగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీనివాస్, బాలస్వామి, ఏసీపీలు సురేంద్ర, డీఎస్పీలు శ్రీనివాస్, సాంబరాజు, ఆర్ఐలు సతీష్, ఇన్‌స్పెక్టర్లు క్రాంతికుమార్, విశ్వేశ్వర్, శ్రీనివాస్, ఎస్ఐ విజయ్ కుమార్, ఆర్ఎస్ఐ శ్రవణ్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# తాడిచెర్ల బొగ్గు గని బ్లాక్ -2 సింగరేణికి అప్పగించడం చారిత్రాత్మక నిర్ణయం..!





## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కందుల సంధ్యారాణి..!

నీలగిరి వార్త,గోదావరిఖని :

తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణి సంస్థకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం నేపథ్యంలో నేడు హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు & గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి తట్ట చెమ్మస్ బహుకరించి ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణికి కేటాయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించిందని అన్నారు. ఈ7 నిర్ణయం వల్ల సింగరేణి సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికులకు ఉపాధి భద్రత, సంస్థ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతా యని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, దేశ ఇంధన భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కేంద్ర బొగ్గు ఢ గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతోనే తాడిచెర్ల బొగ్గు గని సింగరేణికి కేటాయించడం సాధ్యమైందని కొనియాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, తెలం గాణ పారిశ్రామికాభివృద్ధి, ఆర్థిక ప్రగతి లో సింగరేణి మరింత కీలక పాత్ర పోషించేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపా ధ్యక్షులు ముకేశ్ గౌడ్ మాజీ పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీ ల్ రెడ్డి ,దుర్గం అశోక్, , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందుగుల శ్రీనివాస్, పూనమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.....

# నాగర్ కర్నూల్ లో ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవం

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP 78వ ఆవిర్భావ దినోత్సవం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా విద్యార్థులతో పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ తీయడం జరిగింది అనంతరం రాంనగర్ కాలనీలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఏబీవీపీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ సూరంపల్లి సుధాకర్ గారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP జాతీయ విద్యార్థి దినోత్సవం 78వ ఆవిర్భావ దినోత్సవం 1949 జూలై 9న ఆవిర్భవించిన విద్యార్థి పరిషత్ నేటితో 78వ ఆవిర్భావ దినోత్సవం ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుందని 5 మంది విద్యార్థులతో ప్రారంభమై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటాక్ నుంచి కటక్ వరకు 78 లక్షల విద్యార్థుల సభ్యత్వం తో ప్రపంచములోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచిందని ఎబివిపి నినాదాలు నేడు దేశానికి విధానాలుగా మారాయిఅని, కాశ్మీర్ ఆర్టికల్ 360 రద్దు కై నినదించి ఉద్యమించి విజయం సాధించిన ఘనత ఎబివిపిదని, అక్రమ వలసదారుల ఏరివేతకు సేవ్ అస్సాం టుడే సేవ్ ఇండియా టుమారో అని అక్రమ వలసదారుల వల్ల ఏర్పడే జాతీయ భద్రత విషయంలో ఎబివిపి చేసిన ఉద్య మాలు నేడు ఈశాన్య రాష్ట్రాలు భారత్ తో బలంగా నిలుచుటకు ఆధారం అయి ందని, తెలంగాణ, బెంగాల్, కేరళ మరి యు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వామపక్ష విదేశీ కుట్రలను, నరహంతక నక్సలైట్ల తూటాలకు ఎదురించి, జాతీయ వాదాన్ని పెంపొందించటానికి భారత్ మాతాకి జై అంటూ అనేక మంది ఎబివిపి కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని, అటువంటి మహా వీరులు పుట్టిన గడ్డ నల్గొండ లో నాడు జాతీయ వాదాన్ని దేశభక్తిని విద్యార్థుల్లో పెంచిన ఏచూరి శ్రీనివాస్ అన్నని నా నివాళ్ళు అర్పిస్తున్నానని అన్నారు, ఏచూరి శ్రీనివాస్ అన్నని చంపి ఈ గడ్డపైన జాతీయవాద దేశ భక్తులు లేకుండా చేసి విదేశీ వామపక్ష భావజాలాన్ని విస్తరించాలని కలలు గన్నా విపక్ష రాడికల్స్ నేడు భూతద్దం వెతకాలని అదే ఏచూరి శ్రీనివాస్ అన్నని నమ్మిన జాతీయవాదం ప్రతి విద్యార్థి మదిలో మనసుల్లో విస్తరించిందని అందుకు నేడు ఇక్కడ కాగడా జండా పట్టుకొని భారత్ మాతాకి జై అని నినదిస్తున్న ఈ వేలాదిగా విచ్చేసిన విద్యార్థుల సంఖ్య వారి ఉచ్చాహం సాక్ష్యం అని వామపక్ష వాదుల వ్యక్తి నిర్మూల సిద్ధతం నేడు భారత పటంలో శాశ్వితంగా నిర్మూలింపబడిందని, జాతీయవాద వ్యక్తి నిర్మాణ సిద్ధాంతం పల్లె పల్లెలో ప్రతి ఇంటిలో విస్తరించిందని అన్నారు, భారత దేశంను ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుపుటకు ఎబివిపి 78 సంవత్సరాలుగా చేస్తున్న ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కన్వీనర్ శాంతన్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్, శివ, భరత్, డానియల్, శివ, జీవన్, సందీప్, విష్ణు, కీర్తన, కృష్ణవేణి ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధ పడుతున్న మారం ప్రవీణ్ కు 27వేల రూపాయల ఆర్థిక సాయం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మానవత్వం మిగిలేవుంది అని నిరూపిస్తున్న దాతలు.**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రముఖ కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ అనారోగ్య బారిన పడడంతో, అతని కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఆసుపత్రిలో చేర్పించగా, వైద్యులు తాత్కాలిక చికిత్స అందించి, హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించాలని, వైద్యానికి దాదాపు 25 లక్షల నుండి 35 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలపడం, ఆర్థిక పరిస్థితులు బాగాలేక మారం ప్రవీణ్ ఇంటికి రావడం జరిగింది. ప్రస్తుతం అతను అనారోగ్యంతో తీవ్రఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. గతంలో ఇతను సామాజికసేవలలో పాలుపంచుకుంటూ, ఎంతో మందికి ఆపద సమయంలో అండగా నిలిచారు. కానీ ఇతనికి ఇలాంటి క్లిష్టమైన పరిస్థితి రావడం బాధాకరమైన విషయం. ఆయన వైద్యం పెద్దమొత్తంలో ఖర్చుతో కూడుకున్న విషయం కావడంతో అతనికి మనం మానవతా దృక్పథంతో సహాయ, సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనాఉందని సోషల్ మీడియా ద్వారా కోరగా దాతలు స్పందించి అందించిన విరాళాలు డబ్బులు 27వేల రూపాయలు అతని ఇంటికి వెళ్లి అందజేయడం జరిగిందని ఇంకా ఎవరైనా దాతలు మారం ప్రవీణ్ కోలుకోవడానికి వైద్య ఖర్చులకి ఆర్థిక సాయం అందించాలని అనుకునేవారు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టు గూగుల్/ఫోన్ పే




నం. 89855 88060 కు అందిస్తే వారికి అందజేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ సభ్యులు మధు మహేష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్.

**వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రీనివాసులు.**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడిన నలుగురు నిందితులను వేములవాడ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:**

ఆడెపు రవి ఏ చోరు రవి, తండ్రి: శ్రీనివాస్, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్, నివాసం: హెచ్.నెం. 12-2-33, బి.వై.నగర్, సిరిసిల్ల పట్టణం.

గాజులవేణి అరుణ్ కుమార్, తండ్రి: రమేష్, వయస్సు: 23 సంవత్సరాలు, నివాసం: కొలనూర్ గ్రామం, కొనరావుపేట మండలం. ఈగ కృష్ణ, తండ్రి: భాస్కర్, వయస్సు: 27 సంవత్సరాలు, నివాసం: బి.వై.నగర్, సిరిసిల్ల పట్టణం. గాజుల హేమంత్, తండ్రి: రమేష్, వయస్సు: 20 సంవత్సరాలు, నివాసం: కొనరావుపేట గ్రామం, కొనరావుపేట మండలం. ఈసందర్భంగా ప్రజలకు సూచనలు చేస్తూ, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎక్కువ రోజుల పాటు ఇంటికి దూరంగా ఉండే సందర్భంలో సమీప బంధువులు లేదా నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా, అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు



గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో నేరాలను మరింత సమర్థవంతంగా నియంత్రించగలమని డిఎస్పీ పేర్కొన్నారు.

# జులై 10వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందు ను జయప్రదం చేయండి

**ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈ నెల జూలై 10వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బందును రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా జయ ప్రదం చేయాలని, ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు గురువారం రోజునవిలేకర్ల సమావేశం లో మాట్లాడారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్య రంగాన్ని నాశనం చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల కు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని నాశనం చేసే విధంగా పరిపాలన చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను నాలుగు వేలకు కుదించే కుట్రలో ప్రభుత్వం ఉందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాల నర గడుస్తున్న కూడా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రి లేరు అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫామ్స్ అందలేదన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజుల నియంత్ర చట్టం తీసుకురావాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డీఈవో మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు ప్రభుత్వ కళాశాలలో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కంప్యూటర్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి అధునాతన భవనాలను నిర్మించాలన్నారు విద్యార్థులకు ఉచిత బస్సు రవాణా శాఖ కల్పించి బస్సులు నడపాలి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25% ఉచిత విద్య ప్రవేశాలు కల్పించాలి అన్నారు కాంగ్రెస్




ప్రభుత్వం రాష్ట్రంలో విద్యారంగ నికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి ఐదు లక్షల విద్య భరోసా కార్డులు ఉచిత లాప్టాప్ అందించాలన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా తెరిచి పాఠ్య పుస్తకాలు యూనిఫాంసు నోట్ బుక్స్ కేంద్రాలను వెంటనే మూసివేయాలీ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో చీజూ 2020 అమలు కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్సు కాస్మొటిక్ చార్జీలను పెంచి పెండింగ్ బిల్లులను వెంటేనే విడుదల చేయాలి అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈ నెల జూలై 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టే తెలంగాణ రాష్ట్ర విద్యా సంస్థల బందును విద్యార్థులు మేధావులు కవులు రచయితలు విద్య సంస్థలు అందరూ మద్దతు తెలిపీ బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీతన్ , మహేష్, అఖిల్, బాలాజీ, అభినయ్, వివేక్, అర్జున్, ప్రవీణ్, జస్వంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట నమోదులో ప్రథమ స్థానంలో నిలవాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బడిబాట నమోదులో కామారెడ్డి జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మన కామారెడ్డి జిల్లా నాలుగవ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం కంటే అదనంగా 10 శాతం విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని అధిగమించిన మాచారెడ్డి మండల విద్యాధికారి సురభి దేవేందర్ రావు, తాడ్వాయి మండల విద్యాధికారి రామస్వామి, కల్వరాల కాంప్లెక్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఎర్రాపహాడ్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయు లు సంగారెడ్డి ని కలెక్టర్ సన్మానిం చారు. బడిబాటలో విద్యార్థులను నమోదు పెంపు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలప్రధానోపాధ్యాయుడు ప్రతిష్టాత్మకంగా స్వీకరించి తమకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలని కలెక్టర్ కోరడం జరిగింది. కామారెడ్డి జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో ఉండే



విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ గిరి, జిల్లా విద్యాధికారి మల్లిఖార్జున్, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగవేందర్, వేణు గోపాల్ పాల్గొనడం జరిగింది.

# కె.పి.రాజారెడ్డి జన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో డ్యుయల్ డెస్క్ ల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సారథ్యంలోని కె.పి. రాజారెడ్డి జన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు కామారెడ్డి పట్టణంలోని పలు పాఠశాలల్లో డ్యుయల్ డెస్క్ అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కొరత కారణంగా విద్యార్థులు చదువులో వెనక పడకూడదు అని సంకల్పంతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సారథ్యంలోని కె.పి. రాజారెడ్డి జన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరం నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లకు సుమారు 5కోట్ల వ్యయంతో విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేసిన సంగతి తెలిసిందే అని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక నేల మీద చిన్నారులు, విద్యార్థులు కూర్చోకూడదు అనే ఉద్దేశంతో అన్ని పాఠశాలలలో విద్యార్థులకు సరిపడా డ్యుయల్ డెస్క్ బెంచీలు అందజేస్తున్నారని అన్నారు. ఇది ఇంతటితో ఆగేది కాదు అని రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కావాలని అన్ని మౌలిక సదుపాయాలు శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రభుత్వం తరుపున కాకుండా తన స్వంత నిధుల ద్వారా కూడా అందజేస్తారని అన్నారు.



# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా విద్యార్థులు జాగ్రత్తలు వహించాలి..

**నీలగిరి వార్త ప్రతినిధి**

**అల్మాస్ పూర్ కేజీబీవీ లో ఉచిత ఆరోగ్య శిబిరం**

**166 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది.**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్ పూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ లో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.

ఈ శిబిరంలో 166 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సీజనల్ వ్యాధుల నివారణకు మందులు పంపిణీ చేసినట్లు సర్పంచ్ వెంకట్ రెడ్డి, ాచీవీ సుమలత, ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులందరూ పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ అజంత, ఆశ వర్కర్లు మనీషా తదితరులు పాల్గొన్నారు




# వేములవాడలో సీజనల్ వ్యాధుల నివారణకే స్పెషల్ డ్రైవ్: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి బస్టాండ్ వరకు ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీతవర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోరిల పూడికతీత పనులను ముమ్మరంగా చేపట్టారు. గురువారం స్థానికంగా జరుగుతున్న ఈ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందకుండా, తద్వారా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో డ్రైనేజీలు, మోరిలలో నీరు సాఫీగా సాగిపోయేలా పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని, ప్రజారోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ తరఫున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరుపయోగంగా ఉన్న పాత్రలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తలసేమియా లైఫ్ సేవర్ అవార్డును అందుకున్న వాసవి క్లబ్ బీబీపేట్

**తల సేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడినందుకు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 120 యూనిట్ల రక్తాన్ని సేకరించిన వాసవి క్లబ్ బీబీపేట్ కు తల సేమియా లైఫ్ సేవర్ అవార్డు 2026 ను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అమ్మద్ లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ అహ్మద్ లు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న కోసం 2025 వ సంవత్సరంలో 120 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాసవి క్లబ్ లలో మొదటి స్థానంలో నిలిచిన వాసవి క్లబ్ బీబీపేట్ కు తలసేమియా లైఫ్ సేవర్ అవార్డును అందజేయడం జరిగిందని,తల సేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు జీవితాంతం రక్తం అవసరమని అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు వచ్చిన వాసవి క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఒక రక్తదాన శిబిరాన్ని చిన్నారుల కోసం నిర్వహించాలని విజ్ఞప్తి చేయగా దానికి సానుకూలంగా స్పందించి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఇప్పటివరకు 6000 యూనిట్లకు పైగా రక్తాన్ని తలసేమియా బాధిత చిన్నారుల కోసం సేకరించడం జరిగిందని అన్నారు.రక్తదాన శిబిరాలను నిర్వహణకు యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు పర్ష వెంకటరమణ,వాసవి క్లబ్ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రెడ్డి శెట్టి శ్రీనివాస్,వైస్ గవర్నర్ భాశెట్టి నాగేశ్వర్,జోనె చైర్మన్ తడుపునూరి నాగభూషణం, విశ్వ మోహన్,నంగునూరి చంద్ర శేఖర్,బచ్చు రామచంద్రం, నీల బైరయ్య,రెడ్డి శెట్టి వెంకటేశం, పెద్ది నాగయ్య, ఇల్లందులో ఆంజనేయులు, తొడుపునూరి శ్రీనివాస్, వాసవి క్లబ్






సభ్యులు పాల్గొనడం జరిగింది.

# అనుపురం రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భరోసా**

**జిల్లా ఎస్పీతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ**

వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బొలెరో వాహనం, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో గాయపడి వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా ఎస్పీ మహేష్ బి, గీతేతో కలిసి ఆయన పరామర్శించారు..బాధితులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో బొలెరో వాహనంలో కూలీలు ఉన్నారని, వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు...తీవ్రంగా గాయపడిన ఆ ఇద్దరిని మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు...బాధితులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.











# ఎల్-నినో" ప్రభావంపై మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్







**వరి విస్తీర్ణం తగ్గించి ఆరుతడి పంటల వైపు వెళ్లాలని కలెక్టర్ సూచన**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గురువారం రోజున రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. "ఎల్-నినో" ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశా నిర్దేశం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి ఆవశ్యకత అధికంగా ఉన్న వరి పంట విస్తీర్ణాన్ని తగ్గించాలని సూచించారు. రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. మొక్కజొన్న, సోయా, పెసర్లు, అలసందలు, మినుములు, కందులు, పత్తి మరియు కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు.ప్రధాన రిజర్వాయర్లైన నిజాంసాగర్, పోచారం, కౌలాస్ నాలాలో నీటి నిల్వ సామర్థ్యం మరియు నీటి ప్రవాహం తక్కువగా ఉన్నందున వరి సాగును తగ్గించాలని కోరారు.రైతు వేదికల్లో వ్యవసాయ మరియు నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి, రైతులకు ఆరుతడి పంటల ప్రాముఖ్యత, సాగు పద్ధతులు, ప్రభుత్వ సహాయాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, మోహన్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు.ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గోదాం పరిసర ప్రాంతాల భద్రత, రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు.





# ప్రైవేట్ స్కూల్స్ పేరుతో జరుగుతున్న విద్యా దోపిడీనిఅరికట్టాలి






**టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను పవిత్రమైన సేవగా కాకుండా, కోట్ల రూపాయల వ్యాపారంగా మార్చి పేద మరియు మధ్యతరగతి కుటుంబాల రక్తాన్ని పీలుస్తున్నాయి. ఫీజుల పేరుతో ఇష్టాను సారంగా వేలాది రూపాయలు వసూలు చేస్తూ, తల్లిదండ్రులను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారు.ఒకవైపు ప్రభుత్వం ఉచిత, నిర్బంధ విద్య హక్కు గురించి మాట్లాడుతుంటే, మరోవైపు ప్రైవేట్ విద్యా మాఫియా విద్యార్థుల భవిష్యత్తును డబ్బుతో కొలుస్తోంది. పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, బ్యాగులు, నోట్‌బుక్స్, టైలు, బెల్టులు, ప్రత్యేక కోచింగ్ పేరుతో అధిక ధరలకు అమ్ముతూ బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నారు. బయట కొనుగోలు చేయడానికి అనుమతించకుండా తల్లిదండ్రులను బలవంతం చేయడం చట్టవిరుద్ధం.

పిల్లల చదువు పేరుతో తల్లిదండ్రుల కన్నీళ్లపై సామ్రాజ్యాలు నిర్మిస్తున్న విద్యా వ్యాపారులను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలి.ఈ రోజు ఒక పిల్లవాడిని ప్రైవేట్ పాఠశాలలో చదివించాలంటే తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యా వ్యవస్థకు మచ్చ. విద్యను అమ్ముకునే వస్తువుగా మార్చిన యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెరుగుతుంది.మా డిమాండ్లు:కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ప్రత్యేక విచారణ జరపాలి.అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.స్కూల్‌ల్లో పుస్తకాలు, యూనిఫాంలు మరియు ఇతర వస్తువుల బలవంతపు అమ్మకాలను వెంటనే నిలిపి వేయాలి.ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాల ఫీజులను ప్రజలకు బహిరంగంగా ప్రకటించాలి. నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి.విద్యను వ్యాపారం చేస్తున్న విద్యా మాఫియాకు మా హెచ్చరిక పిల్లల భవిష్యత్తుతో వ్యాపారం ఆపండి.ప్రభుత్వానికి మా చివరి విజ్ఞప్తి విద్యను అమ్ముకునే వ్యాపారులను కాపాడకండి, విద్యార్థులను మరియు తల్లిదండ్రులను కాపాడండి. వెంటనే చర్యలు తీసుకోండి.విద్య హక్కు వ్యాపారం కాదు! తల్లిదండ్రుల దోపిడీ ఇక చెల్లదు!విద్యా మాఫియా దౌర్జన్యాలకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గట్టి సమాధానం చెబుతుంది!

# సీనియర్ జర్నలిస్ట్ కు శుభోదయ కాలనీ మాజీ ప్రెసిడెంట్ బెదిరింపులు.





**కాలనీలో అద్దెకు ఉండేవాడివి వార్తలు రాస్తావా అంటూ అవమానం.**

**శుభోదయ కాలనీ నుండి ఇల్లు ఖాళీ చేసి పోవాలంటూ బెదిరింపు.**

**వాస్తవాలను బయట ప్రపంచానికి తెలియకుండా జర్నలిస్టుల నోరు నొక్కుతున్న వైనం.**

**హయత్ నగర్ నీలగిరి వార్త జూలై 09**

గత 24 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ అదే కాలనీలో నివసిస్తున్న ఓ జర్నలిస్టును అదే కాలనీకి చెందిన ఓ మాజీ కాలనీ ప్రెసిడెంట్ బెదిరింపులకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే లెక్చరర్స్ కాలనీ డివిజన్ కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్1లో గత వారం రోజుల నుండి ఒక మటన్ షాపు వద్ద నిత్యం డ్రైనేజీ పొంగిపొర్లి కాలనీ రోడ్డు మొత్తం తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది.కాలనీ అధ్యక్షుడికి సమస్య గురించి వివరించిన పరిష్కారం కాలేదు.ఈ క్రమంలో సదరు రిపోర్టర్ ఒక ప్రముఖ దినపత్రికలో డ్రైనేజ్ సమస్యకు సంబంధించిన వార్త కథనాన్ని రాసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేందుకు శుభోదయ కాలనీకి గురువారం రావడం జరిగింది.పక్కనే ఉన్న ఒక బిల్డింగ్ నుండి వచ్చే డ్రైనేజ్ పైప్ లైన్ చిన్నగా ఉండడంతో సమస్య వస్తుందని గుర్తించిన అధికారులు ఆ ఇంటి యజమానితో సమస్య పరిష్కారానికి పెద్ద పైప్ లైన్ వేసుకోవాలని సూచించడం జరిగింది.ఆ సమయంలో సదరు రిపోర్టర్ ఆ ఇంటి యజమానితో సమస్యను వివరిస్తుండగా అక్కడకు వచ్చిన శుభోదయ కాలనీ మాజీ ప్రెసిడెంట్ చిందులు తొక్కుతూ మొన్నటి నుండి చూస్తున్నాను చాలా రెచ్చిపోతున్నావు,మా కాలనీలో అద్దెకు ఉంటూ కాలనీ సమస్యల గురించి వార్తలు రాస్తావా ఈ కాలనీ నుండి దెం.... అంటూ వ్రాయలేని భాషలో పదజాలం ఉపయోగించి తీవ్రంగా అవమానించడం జరిగింది.సదరు మాజీ కాలనీ ప్రెసిడెంట్ తన వ్యాపారం కోసం అద్దెకు తీసుకున్న షాపు ఇంటి యజమాని ఒక రిపోర్టర్ ను అలా అవమానించడం తప్పు అని వారించే ప్రయత్నం చేశాడు.అద్దెకు ఉండే రిపోర్టర్లు ప్రజా సమస్యలపై వార్తలు రాసే హక్కు లేదా? అద్దెకి ఉండే వాళ్లు అంటే వీరికి ఎందుకు చులకన? జర్నలిస్టులు ఇలాంటి అవమానాలను భరిస్తూ మనశ్శాంతిని కోల్పోతూ సమాజంలో నెలకొన్న సమస్యలను వ్రాయడంపై దృష్టి సారించలేని పరిస్థితులు నెలకొంటున్నాయని సదరు రిపోర్టర్ వాపోయారు. శుభోదయ కాలనీ పార్కులో హైమాస్ట్ లైట్ పనిచేయనప్పుడు, కాలనీలో వీధి దీపాలు వెలగనప్పుడు,కాలనీ రోడ్లపై చెత్త పేరుకుపోయినప్పుడు, డ్రైనేజీ సమస్య ఏర్పడినప్పుడు తన కలం ద్వారా పత్రికలో వార్త రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించింది ఈ రెంటల్ రిపోర్టర్ అనే విషయాన్ని మరచిపోవద్దన్నారు.మరి గత వారం రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లి కాలనీలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.మీరు పట్టించుకుంటే తన దైనందిన పనులు మానుకొని అధికారుల చుట్టూ తిరిగే శ్రమ తనకు ఉండేది కాదు కదా అన్నారు.నిత్యం ప్రజా సమస్యలపై వార్తలు రాసే తాను తన ఇంటి ముందు సమస్యను పరిష్కరించుకోకుంటే తను జర్నలిజం వృత్తిలో కొనసాగడం వృధా అన్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత అని, దాన్ని అడ్డుకునేందుకు బెదిరింపులకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.తనపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఏదైనా దాడి జరిగితే సదరు వ్యక్తి బాధ్యత వహించాలన్నారు.రెంటల్ రిపోర్టర్ అని అవమానించిన సదరు కాలనీ మాజీ అధ్యక్షుడు తన వ్యాపారాన్ని ఒక అద్దె ఇంటిలోనే కొనసాగిస్తుండడం ఇక్కడ కొసమెరుపు.

# జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన టీఎన్జీవోల సంఘం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి నరేడ్ల ప్రశాంత్ రెడ్డి ని టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నరేడ్ల ప్రశాంత్ రెడ్డి ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం టీఎన్జీవోల సంఘం నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, టీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తోట రామస్వామి, జిల్లా కార్యదర్శి శంకర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పట్టణ అధ్యక్షులు మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఊట్కూరి రవీందర్ రెడ్డి గారికి అభినందనలు

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతి నిధి**

ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలకు జాతీయ స్థాయి "బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు-2026" లభించడం పట్ల హృదయపూర్వక అభినందనలు తెలిపిన దొగ్గలి శ్రీధర్ , మాదాసు సంజీవ్ , కుసుంబ ఆదర్శ్ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న కళాశాల ఛైర్మన్ ఊట్కూరి రవీందర్ రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారికి అద్భుతమైన ఉద్యోగ మరియు కెరీర్ అవకాశాలను కల్పిస్తూ మీరు చేస్తున్న కృషికి ఇది ఒక గొప్ప గుర్తింపు.మీ నాయకత్వంలో కళాశాల మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యా రంగంలో మరెన్నో అద్భుతమైన విజయాలను సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.



# బాన్సువాడ కేంద్రం సంక్షేమ హాస్టల్ ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ కేంద్రం సంక్షేమ హాస్టల్. ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ మరియు సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలి అని ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్. మొన్న కామారెడ్డి జిల్లా బాన్స్వాడ పట్టణం ఎస్సీ హాస్టల్లో బాలిక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఏసు నాయకులు అన్నారు అమృత చాలా చురుకైన విద్యార్థిని అని వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. కుటుంబానికి న్యాయం జరిగే విధంగా నష్టపరిహారంగా 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని, అదేవిధంగా అమృత చనిపోవడానికి కారణమైన కారకులైన వారిని శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుంది. సంక్షేమ హాస్టల్లో పేదల నిలయాలని వాటిని స్మశాన వాటిక లాగా మార్చడం చాలా బాధాకరమని, అమృత లాంటి విద్యార్థిని కోల్పోవడం చాలా బాధాకరమని ఇప్పటికే విద్యార్థినిలు భయభ్రాంతులతో ఉన్నారని హాస్టల్ కు మహిళా వాచ్మెన్ కుక్ వంట మనిషిని పర్మినెంట్ హాస్టల్ వార్డెన్ నియమించాలని అదేవిధంగా హాస్టల్ విద్యార్థుని లకు నాణ్యమైన భోజనం అందించాలని వారన్నారు. సంక్షేమ అధికారులు నెలకోసారి పర్యవేక్షణలో ఉంటే ఇలాంటి సంఘటనలు జరగవని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. ఇప్పటికైనా ఆత్మహత్యకు గురైన అమృత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు, లేని యెడల భవిష్యత్తులో



ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి వేస్తామని తెలియజేస్తున్నాం. ఇప్పటికైనా హాస్టల్ వార్డెన్ హాస్టల్ సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారి పనిలో కొత్తవారిని నియమించాలని జిల్లా కలెక్టర్ కి, ఆర్ డి ఓ కి విజ్ఞప్తి చేస్తాం, లేని ఎడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. సమావేశం లో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి.శివప్రసాద్ నాయకులు సంపత్, సనత్, సిద్దు, రాజేందర్, రవికుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**నీలగిరివార్తకరీంనగర్ ప్రతి నిధి**

చొప్పదండి మండలంలోని వెదురుగట్ట గ్రామం లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పంతంగి నందు గౌడ్ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, పాలకుర్తి అనిల్ గౌడ్ పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ప్రత్యేక కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మాచారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచనల మేరకు, ఏఎస్ఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, మానవ అక్రమ రవాణా నియంత్రణ వంటి సామాజిక అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, ఏ చిన్న పొరపాటు చేసినా జీవితంపై తీవ్ర ప్రభావం పడుతుందని విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని సూచించారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లో డయల్-100, సైబర్ నేరాల ఫిర్యాదులకు 1930, మహిళల భద్రత కోసం కామారెడ్డి షీ టీమ్ -- 8712686094 నంబర్లను వినియోగించాలని తెలిపారుపోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, వారి బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థు లను ఆకట్టుకుని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు, విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిం చేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూనే ఉంటారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో అన్న అక్క మెంటార్షిప్ కింద ఏఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతులు ప్రారంభం

**కరీంనగర్ జూలై 09నీలగిరి వార్త**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'అన్న అక్క మెంటార్షిప్' కార్యక్రమంలో భాగం గా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలకు చెందిన బీకాం, బీబీఏ విద్యార్థులు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, పైథాన్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటే షనల్ థింకింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి. రాజయ్య తెలిపారు. సెప్టెంబర్ 30 వరకు మొత్తం 30 గంట ల శిక్షణ అందించనున్నట్లు కామర్స్ విభాగ నోడల్ అధికారి డా. ఎం. మల్లారెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డా. కడారు సురేందర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్, కళాశాల అధ్యాపకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

